ఆంధ్రజ్యోతి



5 జయశంకర్ భూపాలపల్లి

ఆదివారం 14 సెప్టెంబరు 2025

మేడారం పనులు నాణ్యతతో చేపట్టాలి

బీజేపీ ములుగు జిల్లా అధ్యక్షుడు

తాడ్వాయి, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): తాడ్వాయి మండలం మేడారం వనదేవతల దేవస్థానం అభివృద్ధి పనులను నాణ్యతగా చేపట్టాలని బీజేపీ ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం డిమాండ్ చేశారు. పార్టీ శ్రేణులతో కలిసి మేడారంలో ఆయన శనివారం పర్యటించారు. పార్టీ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో సమ్మక్క-సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజును దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గద్దెల ప్రాంగణంలో మాట్లాడుతూ దేవస్థానం అభివృద్ధి నాణ్యతతో జరగాలన్నారు. శాశ్వత ప్రతిపాదికన చేపట్టనున్న పనులు ఆదివాసీ సంస్కృతీ సంప్రదాయలకు అనుగుణంగా ఉండాలని డిమాండ్ చేశారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు కృష్ణకర్‌రావు, గుగులోతు స్వరూప, భూక్య జవహర్‌లాల్, పల్లా బుచ్చయ్య, నగరపు రమేష్, భర్తపురం నరేష్, మండల లవణ్ కుమార్, డ్యాగల సలేందర్, మాధరి శ్రీకాంత్, చెంగల సుభాష్, సిద్దబోయిన పాపారావు, జానకీరావు, గండెపల్లి సత్యం, కత్తి హరీశ్ గౌడ్, వీరన్న తదితరులు ఉన్నారు.

రామప్ప ఆలయాన్ని సందర్శించిన అమెరికన్లు

వెంకటాపూర్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పాలంపేట గ్రామంలో ఉన్న యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని అమెరికా దేశానికి చెందిన బ్రాడ్, రాచెల్ శనివారం సందర్శించారు. ముందుగా వారు రామలింగేశ్వరస్వామిని దర్శించుకోగా అర్చకులు హరీష్‌శర్మ, ఉమాశంకర్ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు ఆలయ శిల్పకళా సంపదను వీక్షించారు. ఆలయ చరిత్ర, విశిష్టత గురించి గైడ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆలయానికి తూర్పు ముఖద్వారాన ఉన్న నందీశ్వరుడి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం గార్డెన్‌లో కొద్దిసేపు సేదతీరారు.




కోల్ కోలేని దెబ్బ!

- బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గండి
- అధిక వర్షాలతో విఘాతం
- నష్టాలు చవిచూసిన సింగరేణి
- ఈ ఏడాది టార్గెట్ 78 మిలియన్ టన్నులు
- ఇప్పటి వరకు 24.19 మిలియన్ టన్నులు మాత్రమే ఉత్పత్తి

భూపాలపల్లి, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాలతో సింగరేణి సంస్థ భారీ నష్టాలనే చవిచూసింది. ముఖ్యంగా ఈఏడాది లక్ష్యాలకు విఘాతం కలిగింది. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న మొత్తం 20 ఉపరితల గనుల్లో ఈ ఏడాది 78 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయాలనే టార్గెట్ ఉండగా జూలై చివరివారం నుంచి సెప్టెంబరు మొదటివారం వరకు కురిసిన భారీ వర్షాలు విఘాతం కలిగించాయి. లక్ష్యాలకు తగ్గట్టు ఉత్పత్తి చేయలేక సింగరేణి వెనుకబడ్డట్టు గణాంకాలు చెబుతున్నాయి.

కొత్తగూడెం, ఇల్లందు, భూపాలపల్లి, రామగుండం, మందమర్రి, శ్రీరాంపూర్, బెల్లంపల్లి డివిజన్ల పరిధిలో మూడింటిలో మాత్రమే నెలవారీ లక్ష్యాలకు తగట్టు వంద శాతం ఉత్పత్తిని సాధించినట్టు అధికారులు చెబుతున్నారు. గడచిన ఐదు నెలల కాలంలో 25.64 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరగాల్సి ఉండగా కేవలం ఇప్పటి వరకు 24.19 మిలియన్ టన్నుల బొగ్గు మాత్రమే ఉత్పత్తి చేయగలిగారు. ఈ గణాంకాలను పరిగణనలోకి తీసుకుంటే లక్ష్యానికి 1.45 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పాదనలో సింగరేణి వెనుకబడినట్టు తెలుస్తోంది. సింగరేణి వ్యాప్తంగా 94 శాతం ఉత్పత్తి సాధించగా, ఆరు శాతం లక్ష్యాలు వర్షార్పణమయ్యాయి. ఆగస్టు నెలకు సంబంధించి 4.82 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరగాల్సి ఉండగా, నాలుగు మిలియన్ టన్నుల ఉత్పత్తి మాత్రమే జరిగింది. 8.2లక్షల టన్నుల నష్టం వాటిల్లింది.

ఈ ఏడాది సింగరేణి వ్యాప్తంగా మొత్తం 78 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యంగా నిర్దేశించగా ఇప్పటి వరకు 24.19 మిలియన్ టన్నుల ఉత్పత్తి మాత్రమే జరగడంతో రానున్న ఏడు నెలల్లో 56.81 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించాల్సిన పరిస్థితి ఉత్పన్నమైంది. వార్షిక లక్ష్యం చేరుకోవాలంటే నెలకు 8 మిలియన్ టన్నుల చొప్పున బొగ్గు ఉత్పత్తిని సాధించాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం నెలకు నాలుగు నుంచి 4.8 మిలియన్ టన్నుల బొగ్గు మాత్రమే ఉత్పత్తి జరుగుతోందని చెబుతున్నారు. అయితే.. వాతావరణ ప్రతికూల పరిస్థితుల కారణంగా తగ్గిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను పూడ్చుకునేందుకు ఇక నుంచి సగటున 8మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగితేనే వచ్చే ఏడు నెలల్లో నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకునే అవకాశం ఉంటుందని అంటున్నారు. ఇదిలా ఉంటే సింగరేణి వ్యాప్తంగా మూడు డివిజన్లు మాత్రమే నిర్దేశించుకున్న లక్ష్యానికి తగ్గట్టుగా బొగ్గును ఉత్పత్తి సాధించాయని చెబుతున్నారు. ఇందులో ఆగస్టు నెలలకు సంబంధించి కొత్తగూడెం, ఆర్జీ-1, ఆర్జీ-2 డివిజన్లలో 100శాతం ఉత్పత్తి సాధించగా, ఐదు నెలల ఉత్పత్తి లక్ష్యంలో కూడా కొత్తగూడెం, ఆర్జీ-2, మణుగూరు డివిజన్లు మాత్రమే 100 శాతం బొగ్గు ఉత్పత్తిని సాధించాయని తెలుస్తోంది. ఇవి కాకుండా మిగతా డివిజన్లలో వారం రోజుల పాటు కురిసిన వర్షాల కారణంగా తక్కువ స్థాయిలో ఉత్పత్తి సాధించినట్టు గణాంకాలను బట్టి తెలుస్తోంది.



భూపాలపల్లి ఏరియాలో...

సింగరేణి భూపాలపల్లి డివిజన్ పరిధిలో రెండు ఓపెన్ కాస్ట్ గనులు ఉన్నాయి. ఇందులో సగటున రోజుకు పదివేల టన్నుల బొగ్గు ఉత్పత్తి జరగాల్సి ఉంది అయితే.. ఏడు రోజులపాటు ఉత్పత్తికి తీవ్ర విఘాతం కలిగింది. సగటున రోజూ 4వేల టన్నుల ఉత్పత్తి మాత్రమే సాధ్యం కావడంతో వారం రోజుల్లో లక్ష టన్నుల ఉత్పత్తికి నష్టం వాటిల్లింది. నిర్దేశించుకున్న లక్ష్యంలో సగటున రోజుకు 8వేల టన్నులను మాత్రమే ఉత్పత్తి చేయగలిగారు.. వర్షాల కారణంగా భూపాలపల్లి ఏరియాలో సగటున రోజుకు రూ.3 కోట్ల చొప్పున మొత్తం రూ.21 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు అధికారులు వెల్లడించారు. ఇక పోతే జెన్‌కో పరిధిలో ఉన్న తాడిచర్ల బొగ్గు గని లోనూ ఉత్పత్తికి పది రోజులపాటు తీవ్రమైన ఆటంకాలు ఏర్పడ్డాయి. ముఖ్యంగా ఓవర్ బర్డెన్ బురదగా మారడంతో వర్షాలు తగ్గిన తర్వాత కూడా బొగ్గు తవ్వకాలను చేపట్టలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో ఒక్క తాడిచెర్ల గని లోనే రూ. 10 కోట్ల నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. భూపాలపల్లి ప్రాంతంలో మొత్తం రూ. 33కోట్ల మేర బొగ్గు ఉత్పత్తి నష్టపోయినట్టు తెలుస్తోంది.

రవాణా మెరుగుపడితేనే

గ్రామాల అభివృద్ధి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



సీఆర్‌పల్లిలో రహదారి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

చిట్యాల, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : రవాణా వ్యవస్థ మెరుగుపడితేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని ఒడితల, జడల్‌పేట, రామచంద్రాపురం, చింతకుంట రామయ్యపల్లి, నైన్‌పాక గ్రామాల్లో వ్యవసాయ క్షేత్రాలకు పొలాలకు వెళ్లే రహదారులతో పాటు ఇతర గ్రామాలను అనుసంధానం చేసేలా నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శనివారం శంకుస్థాపన చేశారు. నైన్‌పాక గ్రామ శివారులోని సుప్రసిద్ధ శ్రీ నాపాక లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో రూ. కోటితో చేపడుతున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మొక్కను నాటి నీరుపట్టారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సౌకర్యాల ఏర్పాటు, విద్యా, వైద్య రంగాల్లో మెరుగైన సేవలు అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో అభివృద్ధి పనులకు చేపడుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో రూ. 5,2.50 కోట్లు పంచాయతీరాజ్ నిధులు, రూ. 23.70 కోట్లు గిరిజన అభివృద్ధి శాఖ నిధులతో గిరిజన తండాలు, వ్యవసాయ పొలాలకు లింకురోడ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నిక ల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మండల కేంద్రంలోని రాంన గర్ కాలనీ ప్రజలకు గ్రామ శివారులో బీరవోలు పాపిరెడ్డి ధారదత్తం చేసిన భూమికి హద్దులు గుర్తించాలని కాలనీ వాసులు ఎమ్మెల్యే సత్యనారాయణరా వుకు వినతిపత్రం అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తగిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కమ్యూనిటీహాల్‌ను మంజూరు చేయిస్తానని కానీవాసులకు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో చిట్యాల ఏఎంసీ చైర్‌పర్సన్ గుమ్మడి శ్రీదేవి, ఎంపీడీవో జయశ్రీ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా నాయకులు మధువంశీకృష్ణ, తిరుపతిరెడ్డి, రత్నాకర్‌రెడ్డి, దొడ్డి కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం రైతుల ఆందోళన



గ్రోమోర్ సెంటర్ వద్ద రైతులు

కాటారం, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని గ్రోమోర్ సెంటర్ వద్ద యూరియా బస్తాల కోసం రైతులు శనివారం ఆందోళనకు దిగారు. బస్తాలు శుక్రవారం రాగా సెంటర్ నిర్వాహకులు పలువురు రైతులకు స్లిప్పులు ఇచ్చారు. డెలివరీ ఆర్డర్ ఇంకా రాలేదని, మరుసటి రోజు చెప్పారు. దీంతో శనివారం రైతులకు అక్కడికి చేరుకోగా తర్వాత ఇస్తామని చెప్పడంతో నిరసన వ్యక్తమైంది. గ్రోమోర్ సెంటర్, రైతుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో పోలీసులు, ఏఈవో రాజన్న గ్రోమోర్ సెంటర్‌కు వెళ్లి యూరియా బస్తాల కోసం లైన్ కట్టిన రైతులకు డెలివరీ ఆర్డర్ తెప్పించి బస్తా చొప్పున పంపిణీ చేశారు.

హాస్టల్ విద్యార్థికి విద్యుత్ షాక్

- చెట్టు కొమ్మలు కొడుతుండగా ప్రమాదం
- సెలవు ఉండటంతో పనిని పురమాయించిన వార్డెన్
- పరిసరాలను శుభ్రపరుస్తుండగా ఘటన



చికిత్స పొందుతున్న విద్యార్థి రాజేంద్రన్

కృష్ణకాలనీ, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): విద్యార్థి విద్యుత్ షాక్‌కు గురైన సంఘటన భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మండలం గొల్లబుద్దారం ప్రభుత్వ బాలుర వసతిగృహంలో శనివారం చోటు చేసుకుంది. సెలవు కావడంతో హాస్టల్ పరిసరాలను శుభ్రం చేయమని పనులను వార్డెన్ పురమాయించడంతో ఆవిద్యార్థి చెట్టుకొమ్మలు కొడుతుండగా ఈ ప్రమాదం జరిగింది. బాధిత బాలుడు తెలిపిన వివరాల ప్రకారం..

పెద్దకుంటపల్లి గ్రామానికి చెందిన పి. రాజేంద్రన్ గొల్లబుద్దారం ఎస్టీ హాస్టల్‌లో ఉంటూ తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. శనివారం సెలవు దినం కావడంతో హాస్టల్ పరిసరాలను శుభ్రం చేయాలని వార్డెన్ రాంగోపాల్‌రెడ్డి విద్యార్థులకు సూచించాడు. ఈ క్రమంలో హాస్టల్ ఆవరణలో అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలను తొలగించేందుకు రాజేందర్ చెట్టెక్కాడు. కొమ్మలు కొడుతున్నక్రమంలో విద్యుత్ తీగలకు తాకి కిందపడిపోయాడు. దీంతో అతడిని భూపాలపల్లిలోని వంద పడకల ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం విద్యార్థి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉంది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్వీ, ఎస్ఎఫ్ఐ సంఘాల నేతలు అతడిని పరామర్శించారు. ప్రమాదానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పెరిగిన గోదావరి ప్రవాహం

కాళేశ్వరం, సమ్మక్కసాగర్, దేవాదుల వద్ద ఉధృతి - 6లో

సింగరేణి గనిలో ప్రమాదం

- భూపాలపల్లి 6 ఇన్‌క్లైన్‌లో కూలిన బొగ్గు పెళ్ల
- కోల్ కట్టర్‌కు తీవ్ర గాయాలు
- స్వల్పంగా గాయపడిన ఓవర్‌మన్

కృష్ణకాలనీ, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): సింగరేణి భూపాలపల్లి ఏరియా పరిధి కేటీకే 6 ఇన్‌క్లైన్ గనిలో శనివారం ప్రమాదం చోటు చేసుకుంది. బొగ్గు పెళ్లపడి కోల్ కట్టర్ తీవ్రంగా గాయపడ్డాడు. ఓవర్‌మన్‌కు స్వల్ప గాయాలయ్యాయి. భూపాలపల్లి మునిసిపాలిటీ పరిధిలోని జంగేడుకు చెందిన రాదండి మొండయ్య కేటీకే 6 ఇన్‌క్లైన్‌లో కోల్ కట్టర్‌గా పని చేస్తున్నాడు. రోజువారీ విధుల్లో భాగంగా మొదటి షిఫ్టుకు హాజరై అండర్‌గ్రౌండ్‌లోకి దిగాడు. తోటి కార్మికులతోపాటు గని సర్దార్ , ఓవర్‌మన్లతో కలిసి వన్ సెమ్ ఎస్ఎస్ సిక్స్ సైడ్ బాటమ్ పనులు చేస్తుండగా రూఫ్ ఫాల్ అయ్యి బొగ్గు పెళ్ల ఒక్కసారిగా కూలి అతడి కాలిపై పడగా తీవ్ర గాయమైంది. ఆ బొగ్గు పెళ్ల సుమారు వంద కిలోల పైనే ఉంటుందని తెలిసింది. కోల్ కట్టర్ మొండయ్యతోపాటు ఓవర్‌మన్ మనోజ్ కూడా స్వల్పంగా గాయపడ్డాడు. దీంతో వీరిద్దరిని సింగరేణి ఏరియా ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మొండయ్యను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు.

జీఎం, యూనియన్ నేతల ఆరా

కేటీకే 6 ఇన్‌క్లైన్‌లో ప్రమాదం జరిగిన విషయం తెలియగానే సింగరేణి జీఎం రాజేశ్వర్‌రెడ్డి వెంటనే స్పందించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కార్మికుడిని పరామర్శించారు. ఆయన ఆరోగ్యంపై ఆరా తీశారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. ఈ ఘటనపై యూనియన్ నాయకులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఏఐటీయూసీ నాయకులు కొరిమి రాజ్‌కుమార్, మోటపలుకుల రమేష్, ఐఎన్‌టీయూసీ నాయకులు మధుకర్‌రెడ్డి, రాజేందర్, బుచ్చయ్య, టీబీజీకేఎస్ నాయకులు బడితెల సమ్మయ్య, బీఎంఎస్ నాయకులు అప్పాని శ్రీనివాస్, సుజేందర్ ఆస్పత్రిలో క్షతగాత్రులను పరామర్శించారు.



తీవ్రంగా గాయపడిన కోల్ కట్టర్ మొండయ్య, స్వల్పంగా గాయపడిన ఓవర్‌మన్ మనోజ్

సామరస్యంగా కేసులు పరిష్కరించుకోవాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి రమేష్ బాబు
- జాతీయ లోక్ అదాలత్‌కు విశేష స్పందన



జాతీయ లోక్ అదాలత్‌లో మాట్లాడుతున్న జిల్లా జడ్జి రమేష్‌బాబు

కృష్ణకాలనీ, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): పంతాలకు పోయి సాధించేది ఏమీ ఉండదని, వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకోవడమే శ్రేష్కరమని భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్. రమేష్ బాబు అన్నారు. జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్‌ను శనివారం నిర్వహించగా విశేష స్పందన లభించింది. కక్షిదారులు భారీ సంఖ్యలో హాజరై రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ కక్షదారులు రాజీ మార్గాన్ని ఎంచుకొని వివాదాలు లేకుండా ప్రశాంతంగా కేసులను పరిష్కరించుకోవడమే మంచిదన్నారు. లోక్ అదాలత్ ద్వారా రాజీ పడిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఎ. నాగరాజ్, జూనియర్ సివిల్ జడ్జి దిలీప్‌కుమార్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అఖిల్, అడిషనల్ ఎస్పీ నరేష్‌కుమార్, వైద్య ఆరోగ్య శాఖ అధికారి మధుసూదన్, లేబర్ ఆఫీసర్ వినోద, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. శ్రీనివాసాచారి, ప్రధాన కార్యదర్శి శ్రావణ్‌రావు, ఇతర అడ్వకేట్లు, కక్షిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ADMISSIONS OPEN
VIKAS P.G.COLLEGE
VISSANNAPETA, NTR DIST., A.P.,
COURSES:
M.SC - ORGANIC, ANALYTICAL, MATHS, PHYSICS, COMP. SCI., BOTANY, ZOOLOGY
M.A.- ENGLISH, TELUGU | M.ED
FACILITIES:
• HOSTEL 3000 / MONTH
CONTACT :
98495 53107

హాస్టళ్ల బాలికలకు భద్రత కరువు

- కలకలం రేపిన మతమార్పిడి ఉదంతం!
- వార్డెన్లకు తెలియకుండా విద్యార్థినులను బయటకు తీసుకెళ్లిన వైనం
- విచారణ చేపట్టిన ఉన్నతాధికారులు
- పోలీసులకు భజరంగ్‌దళ్, ఏబీవీపీ నేతల ఫిర్యాదు

భూపాలపల్లిటౌన్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ బాలికల హాస్టళ్లకు భద్రత కరువైంది. విద్యార్థినులకు రక్షణ లేకుండా పోయింది. శుక్రవారం రాత్రి భూపాలపల్లి జిల్లా కేంద్రంలో చోటుచేసుకున్న సంఘటనే ఇందుకు నిదర్శనం. జిల్లాలోని మూడు హాస్టళ్ల నుంచి 12 మంది విద్యార్థినులను మునిసిపల్ అధికారి ఇంటికి తరలించి మత మార్పిడికి యత్నించారనే వార్త కలకలం రేపింది.

భూపాలపల్లి పట్టణంలోని ఎల్‌బీనగర్‌లో నివాసం ఉంటున్న మునిసిపల్ టీపీవో సునీల్ ఇంటికి శుక్రవారం సాయంత్రం 6.30గంటల ప్రాంతంలో 12 మంది విద్యార్థినులు చేరారు. వీరిలో భూపాలపల్లిలోని బీసీ హాస్టల్‌కు చెందిన ఐదుగురు, ఎస్సీ హాస్టల్‌కు చెందిన నలుగురు, కాటారం మండలంలోని గంగారం గ్రామంలోని మోడల్ స్కూల్‌లో డే స్కాలర్‌లో పదో తరగతి చదువుతున్న ముగ్గురు బాలికలు ఉన్నారు. టీపీవో భార్య లీనా బీసీ హాస్టల్‌కు వెళ్లి ఐదుగురు విద్యార్థినులను వాచ్‌మన్‌కు చెప్పి బయటకు తీసుకెళ్లింది. ఆ సమయంలో వార్డెన్ మాధవి హాస్టల్‌లోనే ఉన్నప్పటికీ ఆమెకు జ్వరం వచ్చి పడుకుందని పిల్లలు చెబుతున్నారు. అలాగే ఎదురుగానే ఉన్న ఎస్సీ హాస్టల్‌కు లీనా వెళ్లింది. ఆ సమయంలో వార్డెన్ హాస్టల్‌లో లేకపోవడంతో ఆమె అనుమతి తీసుకున్నామని వాచ్‌మన్‌కు నమ్మబలికి విద్యార్థినులను బయటకు తీసుకెళ్లింది. మోటివేషన్ తరగతులకు తీసుకెళ్తున్నామని విద్యార్థినులకు చెప్పింది. ఈ క్రమంలో బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలు.. వాటి నుంచి ఎలా రక్షణ పొందాలి? అనే అంశాలను దారిపొడవునా వివరించింది. తీరా లీనా తన ఇంటికి తీసుకెళ్లాక బైబిల్ గురించి చెబుతూ ప్రార్థనలు చేయిందని విద్యార్థినులు తెలిపారు. విద్యార్థినుల్లో కొందరు క్రిష్టియన్ మతానికి చెందిన వారు ఉండగా ఆరుగురు హిందువులు.

సైన్స్ ఫెయిర్ ఉందని చెప్పి..

కాటారం మండలం గంగారం మోడల్ స్కూల్‌కు చెందిన ముగ్గురు పదో తరగతి విద్యార్థినులు తమ ఇళ్లకు చేరుకోగా ఓ వ్యక్తి ఒక పేరెంట్‌కు ఫోన్‌చేసి తాను మీ అమ్మాయి ఉపాధ్యాయుడినని, భూపాలపల్లిలో సైన్స్ ఫెయిర్ అవగాహన తరగతులు ఉన్నాయని అన్నాడు. మళ్లీ స్కూల్‌కు పంపాలని కోరాడు. దీంతో తల్లిదండ్రులు నమ్మి ఒకరితో ఒకరు మాట్లాడుకొని తమ పిల్లలను పంపారు. రాత్రి 10గంటలైనా ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆందోళనకు గురైన తల్లిదండ్రులు ప్రిన్సిపాల్‌కు ఫోన్‌చేసి అడిగారు. తమ పాఠశాలలో అలాంటి సైన్స్‌ఫెయిర్ ఏమీ లేదని ఆయన సమాధానం చెప్పారు. విద్యార్థినులను ఎవరు తీసుకువెళ్లారో వారి ఫోన్ నెంబర్ ఇవ్వాలని అడుగగా తల్లిదండ్రులు ఇచ్చారు. ఈ క్రమంలో ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్ వచ్చింది. దీంతో మరింత ఆందోళన చెందిన ప్రిన్సిపాల్ 100కు డయల్ చేసి ఫిర్యాదు (మిగతా 8వ పేజీలో)



Economy Classified Display COLOUR CLASSIFIED DISPLAY
ఆంధ్రజ్యోతి లో ప్రకటన ఇవ్వండి - అధిక ప్రచారం పొందండి
బ్లాక్ & వైట్ స్క్వేర్ సెం.మీ. Rs.170/-
ప్రతి మంగళ వారం & శుక్ర వారం మాత్రమే కలర్ స్క్వేర్ సెం.మీ. Rs. 220/-
సింగిల్ మరియు డబుల్ కాలమ్స్ మాత్రమే...
వివరాలకు సంప్రదించగలరు
హన్మకొండ : 9985411172, 9985411677,
వరంగల్ : 9949638376, 9985408173
జనగామ : 9866431354, మహబూబాబాద్ : 9985418040
తొర్రూరు : 9985418040, జయశంకర్ : 9985401232
నర్సంపేట : 9949638376



కల్యాణం జరిపిస్తున్న పూజారులు

కన్నులపండువగా వేంకటేశ్వరుడి కల్యాణం

చిలుపూర్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : చిలుపూర్ గుట్ట బుగులు వేంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారి వార కల్యాణాన్ని కన్నులపండువగా నిర్వహించారు. శనివారం చేపట్టిన స్వామివారి కల్యాణ మహోత్సవానికి దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఈవో భాగం లక్ష్మీప్రసన్న కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. ఉత్సవమూర్తులకు పట్టు వస్త్రాలతో పాటు, ప్రత్యేక పూలమాలలను సమర్పించారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకటయ్య, ధర్మకర్తలు రత్నాకర్‌రెడ్డి, గోలి రాజశేఖర్, గనగోని రమేష్, వెంకటేశ్వర్లు, పుల్యాల నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

అర్చక, ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలి

పాలకుర్తి, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ అర్చక, ఉద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్, పాలకుర్తి సోమేశ్వ రాయల అర్చకుడు డీ.వీ.ఆర్ శర్మ శనివారం హైదరాబాద్‌లోని ధర్మాదాయ, దేవాదాయ శాఖ కమిషనర్ శైలజ రామయ్యర్‌ను శనివారం హైదరాబాద్‌లోని ఆ శాఖ ప్రధాన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందచేశారు. శర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో అర్చక, ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని, అలాగే పెండింగ్ సమస్యలను సత్వరమే పరి ష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారని తెలిపారు.



దేవాదాయ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందచేస్తున్న శర్మ

రాజ్యాధికారమే లక్ష్యం

బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేష్

భూపాలపల్లిటౌన్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీ రాజ్యాధికార సమితి నిర్విరామంగా పనిచేస్తోందని వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేష్ అన్నారు.భూపాలపల్లి పట్టణంలో శనివారం నిర్వహించిన సమావేశానికి భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు గట్ల రాజన్న అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బీసీలు అత్యధిక జనాభా కలిగి ఉన్నారని అన్నారు. 42శాతం రిజర్వేషన్లు అమలు పరచాలని డిమాండ్ చేశారు. బీసీలకు వ్యతిరేకంగా ఏ పార్టీ ఉన్నా.. దానికి పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. రానున్నది బీసీల రాజ్యమేనని అన్నారు. సమావేశంలో రాష్ట్ర జిల్లా నాయకులు ఏరుకొండ హైమావతి, జోగు బుచ్చన్న, సదానందం, వేణుగోపాల్, రజిత, అశోక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన గోదావరి

మహదేవపూర్, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి) : భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వర త్రివేణి సంగమం వద్ద గోదావరి పరవళ్లు తొక్కుతోంది. శనివారం ఉదయం నుంచే ఉధృతంగా 10.2 మీటర్ల ఎత్తుతో ప్రవహిస్తోంది. ప్రవహిస్తోంది. మహారాష్ట్రలో వరుసగా వర్షాలు కురవడంతో గోదావరికి ప్రాణహిత ద్వారా వరద పెరిగింది.

సమ్మక్క సాగర్, దేవాదుల వద్ద..

కన్నాయిగూడెం (ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని తుపాకులగూడెం వద సమ్మక్క సాగర్ ప్రాజెక్టు, గుట్టల గంగారం వద్ద ఉన్న జె.చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టుల వద్ద గోదావరి ప్రవాహం పెరుగుతోంది. కొన్ని రోజులుగా గోదావరి నీటిమట్టం తగ్గు ముఖం పట్టి నిలకడగా ప్రవహించిన గోదావరి శుక్రవారం సాయంత్రం నుంచి స్వల్పంగా పెరుగుతూ వచ్చింది. ఎగువన కురుస్తున్న వర్షాలతోపాటు గోదావరికి ఉప నదులైన ప్రాణహిత, ఇంద్రావతి నదుల నుంచి వరద గోదావరిలో చేరింది. దీంతో శుక్రవారం గోదావరికి మరింత వరద ప్రవాహం పెరిగింది. ఎగువ నుంచి 5,30,800 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండటంతో సమ్మక్క సాగర్ బ్యారేజీలోని మొత్తం 59 గేట్లు ఎత్తి, వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువకు వదులుతున్నారు. ఎలాంటి నీటిని నిల్వ ఉంచకుండా ఫ్రీ ఫ్లోగా ఉంచారు. అలాగే కొన్ని రోజులుగా వర్షాలు సమృద్ధిగా కురుస్తుండటంతో దేవాదుల ఇన్‌టేక్‌వెల్ వద్ద పంపింగ్‌ను నిలిపి వేశారు. ఇక్కడ 81.80 మీటర్ల నీటిమట్టం నమోదైంది. సమ్మక్క సాగర్ బ్యారేజీ వద్ద 80.25 మీటర్ల నీటిమట్టం నమోదైంది.



సమ్మక్కసాగర్ బ్యారేజీ వద్ద గోదావరి

గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం కృషి

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



రోడ్డు నిర్మాణం పనులు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

రేగొండ, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): గ్రామీణాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. భూపాలపల్లి జిల్లా కొత్తపల్లిగోరి మండలంలోని చెంచుపల్లి గ్రామంలో రూ. 1.44కోట్ల నిధులతో నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ గిరిజన గ్రామమైన చుంచుపల్లిలో 28 ఇందిరమ్మ ఇళ్లను కట్టించి లబ్ధిదారులకు అందిస్తామని హామీ ఇచ్చారు. పేదలకు కొత్త రేషన్‌కార్డులు ఇచ్చి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. రాష్ట్రంలో ఐదేళ్లలో 20లక్షల ఇళ్లు కట్టించడమే లక్ష్యంగా రేవంత్‌రెడ్డి సర్కారు పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ క్రిష్టయ్య, కొటంచ ఆలయ చైర్మన్ భిక్షపతి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు ఎడ్ల మల్లారెడ్డి, సీనియర్ నాయకులు పున్నం రవి, మేకల భిక్షపతి, శంకరయ్య, రేగొండ టౌన్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నరేష్, ఎన్‌జీవో సభ్యురాలు పెండ్యాల కోమల, తదితరులు పాల్గొన్నారు.

చైన్ స్నాచర్ అరెస్టు

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): చైన్ స్నాచర్‌ను అరెస్టు చేసినట్టు స్టేషన్‌ఘన్‌పూర్ సీఐ జి.వేణు శనివారం వెల్లడించారు. ఆయన కథనం ప్రకారం. ఈనెల 4న విశ్వనాథపురం గ్రామంలోని పోచమ్మగుడి వద్ద నిలబడిన నారాయణపురం గ్రామానికి చెందిన రైతు కత్తుల రాజమ్మ పుస్తెల తాడును కుక్కల రాంబాబు లాక్కొని పారిపోయాడు. అదే రోజు ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్సై మనీషా సిబ్బందితో కలిసి స్టేషన్‌ఘన్‌పూర్‌లోని శివాజీ సెంటర్‌లో శుక్రవారం సాయంత్రం వాహనాల తనిఖీ చేస్తుండగా రాంబాబు బైక్‌పై రాగా, పొంతన లేని సమాధానాలు చెప్పడంతో విచారించగా, దొంగతనం చేసినట్టు ఒప్పుకున్నాడు. గత ఫిబ్రవరిలో స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఓ వ్యక్తి తన బైక్ డిక్కీలో రూ.70వేల నగదు పెట్టుకొని కిరాణం షాపులోకి వెళ్లి వచ్చేసరికి రాంబాబు ఎత్తుకెళ్లిన కేసు ఇప్పటికే నమోదై ఉంది. గతంలోనే జైలుకు వెళ్లి వచ్చినా అతడిలోనే మార్పు రాలేదు. కార్యక్రమంలో ఎస్సైలు వినయ్‌కుమార్, మనీషా, ఏకాంబరం, శ్రీనివాస్ పాల్గొన్నారు.



నిందితుడు రాంబాబు అరెస్టును చూపుతున్న సీఐ వేణు, ఎస్సైలు

మేడిగడ్డ బ్యారేజీలోకి 5.12 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

మహదేవపూర్ రూరల్, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీ వరద ప్రవాహం కొనసాగుతోంది. శనివారం బ్యారేజీలోకి వచ్చే ఇన్‌ఫ్లో 5.12 లక్షల క్యూసెక్కులుగా నమోదు కాగా గేట్లన్నీ ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువకు పంపిస్తున్నారు. బ్యారేజీ వద్ద గోదావరి నీటిమట్టం 6.20 మీటర్లు నమోదైనట్టు అధికారులు తెలిపారు.

నిజాం రాచరికాన్ని ఓడించిన చరిత్ర కమ్యూనిస్టులదే..

సీపీఎం రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు



నల్ల నర్సింహులు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

జనగామ రూరల్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): నిజాం రాచరికాన్ని ఓడించిన చరిత్ర కమ్యూనిస్టులదే సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ రాజారెడ్డి అధ్యక్షతన శనివారం శ్రీనివాసరావు జనగామలోని నల్ల నర్సింహులు విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాతురి సుగుణమ్మ, చొప్పరి సోమయ్య, కావటి యాదగిరి, చామకూర యాకుబ్, చంతకింది అరుణ తదితరులు పాల్గొన్నారు.

కడుపునొప్పి భరించలేక ఆత్మహత్య

దేవరుప్పుల, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): కడుపునొప్పి భరించలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కామారెడ్డిగూడెంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్సై సృజన్‌కుమార్ కథనం ప్రకారం. ఎండీ అజార్ (32)కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఏడాదిగా అజార్ కడుపునొప్పితో బాధపడుతున్నాడు. ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకుకున్నా ఫలితం లేకుండా పోయింది. దీంతో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకున్నాడు. అజార్ తండ్రి గఫూర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

ఆంధ్రజ్యోతి Sunday Classifieds

WANTED
★ పద్మావతి ఫర్నిచర్ షాప్ శివనగర్, వరంగల్‌లో పనిచేయుటకు Female B.Com Computer, Male MBA, MBA Computer Ph: 9010415400, 9177601779
AJM-13971

WANTED
★ బేబీస్ లైఫ్ హాస్పిటల్‌లో పని చేయుటకు PRO's ఫార్మసిస్ట్ మరియు (రిసెప్షనిస్ట్, కంప్యూటర్ నాలెడ్జ్ ఉన్నవారు 9am to 9 pm. Only లేడీస్ మాత్రమే కావలెను.) కాకాజీ కాలని, హన్మకొండ. సంప్ర॥ 9032753764
AJW-243417

WANTED
★ మడికొండ (ధర్మసాగర్) దగ్గరలో ఉన్న పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు మంచి ఉత్సాహవంతులైన వర్కర్స్ కావలెను. సం॥ప్ర॥ 8247771016, 8247771525
AJW-7681

WANTED
★ HNKలో ప్రముఖ హాస్పిటల్‌లో పనిచేయుటకు అనుభవం గల ల్యాబ్ టెక్నీషియన్, రిసెప్షనిస్ట్ మరియు ANM/GNM కావలెను. (టైమింగ్స్ 7am to 4pm) సం॥ప్ర॥ 8712608501
AJW-4153

WANTED
★ బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ (హన్మకొండ) డిజిటల్ మరియు సోషల్ మీడియా మార్కెటింగ్ కొరకు 1 నుండి 3సం॥ల అనుభవం మరియు నైపుణ్యం గల అభ్యర్థులు కావలెను. సం॥ప్ర॥ 9010591950.
AJW-243502

WANTED
★ హన్మకొండలోని కంటి అద్దాల దుకాణంలో ఫుల్‌టైమ్ పనిచేయుటకు యువతి/యువకులు కావలెను. వయస్సు : 18-25, లోకల్ వారికి ప్రధాన్యత. సం॥ప్ర॥ 9030240970
AJW-243501

WANTED
★ గుడ్‌ఫ్రైడే-క్రైస్తవ సమాధి పేట్టెలు-డైమన్స్, డేకోలం బీడింగ్ + స్టీల్ కేసింగ్ తో చేయబడును. డోర్ డెలవరి సౌకర్యం కలదు. జడ్సన్- 9866585995, 8555919781. గొర్రెకుంట క్రాస్, వరంగల్.
AJH-003452

కావలెను
★ A TO Z BAZAR నందు పనిచేయుటకు అమ్మాయిలు / అబ్బాయిలు కావలెను. వెంటనే సం॥ప్ర॥ A to Z బజార్, అదాలత్ సర్కిల్, గట్టు మహేష్ కాంప్లెక్స్, హన్మకొండ.
AJW-427

PLOT FOR SALE
★ North Facing 150 Sqyds (30X45) located in TNGO'S KUDA Layout, 50 Meters from Kakatiya University Bypass Road surrounded by Houses. Cell.No: 9573886955, 9849732480
AJW-243421

PLOT FOR SALE
★ 300 గజాలు, East Facing, LRS Total Paid, Single Room with H.No: 28-5-474/2, చూట్టూ కాంపౌండ్ వాల్ With Gate సాయికృప కాలని రెడ్డిపురం ప్రాపర్టీ అమ్మకానికి కలదు. సం॥ప్ర॥ 9395561655
AJW-243148

PLOT FOR SALE
★ వేగంగా అభివృద్ధి చెందుతున్న GWMC వరంగల్ NH 163 (200 Ft), PROPOSED : 300 Ft రింగ్ రోడ్డు ఫేసింగ్, రాంపూర్ లేదిబ్ వెంచర్ D.P.No. 3006/2023 లో ప్లాట్స్ కలవు. కావలసిన వారు సం॥ప్ర॥ 9010005556
AJW-243138

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-
గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

PLOT FOR SALE
★ కపిల్ గ్రూప్ Kuda Plots 60 feet 40 feet పెద్దపెండ్యాల రింగ్ రోడ్ దగ్గర మరియు రమన్ స్కూల్ మడికొండ Kuda కలవు. సం॥ప్ర॥ 77802091841
AJW-243426

HOUSE FOR SALE
★ HNK Opp : KUC Police Station, రుద్రమదేవి కాలని, రోడ్ నెం.8, భీమారం 3/2 BHK Ready to Move, మూడు ఇండిపెండెంట్ ఇండ్లు, 160 Sqy, Rs.68 Lakhs కి అమ్మకానికి కలవు. సం॥ప్ర॥ 9118706786, 8074260608.
AJW-243069

HOUSE FOR SALE
★ భవాని నగర్ హన్మకొండ నందు 158 గజాల ఇండిపెండెంట్ ఇల్లు 2 BHK & 1st floor స్లాబ్ వేసిన 2వ ఫ్లోర్‌లో పెంట్ హౌజ్ గల ఇల్లు అమ్మకమునకు కలదు ఆసక్తి కలవారు వెంటనే. సం॥ప్ర॥ 9493810355.
AJW-2955

TO - LET
★ కొత్తగా నిర్మించిన DNL రెసిడెన్షియల్ 3rd Floor లో 2BHK అద్దెకు ఇవ్వబడును. Govt Employeesకు ప్రాధాన్యత, కారు పార్కింగ్ సౌకర్యం కలదు. దేశాయిపేట రోడ్, టీచర్స్ కాలనీ, వరంగల్ సంప్ర సెల్ : 94407 21207
AJK-250561

TO-LET
★ #1-7-1589 శ్రీనివాస నగర్, కాళోజీ కళాక్షేత్రం వెనకాల, హనుమాన్ గుడి ఎదురుగా 3rd ఫ్లోర్ 2BHK for family, 24/7 Water & అన్ని వసతులతో ఇల్లు కిరాయికి ఇవ్వబడును. Rent 6,500/-. Cell.No: 9395561655.
AJW-243122

LEASE / SALE
★ హన్మకొండ మెయిన్ సెంటర్లో మంచి రన్నింగ్ కండిషన్‌లో ఉన్న హోటల్ లీజుకి లేదా సేల్ చేయబడును. సెల్ : 7569268606
AJW-243424

LEASE / RENT
★ రెండెకరాల విస్తీర్ణంలో 800 మంది కెపాసిటీతో గల బిల్డింగ్ కాలేజీలకు, స్కూల్స్‌కి, ఆఫీసులకు పనికి వచ్చునది లీజ్/రెంటుకు & అమ్మబడును. Near Kits ఎర్రగట్టు గుట్ట, HNK. సం॥ప్ర॥ 9110343955, 7672048974
AJW-243068

LODGE FOR SALE
★ WGL-ములుగు రోడ్, I.T.I. ఎదురుగా గల A-1 LODGE (A/C, NON-A/C & కామన్ బెడ్స్) అన్ని సౌకర్యాలు గలది అమ్మబడును. కావలసినవారు వెంటనే సంప్రదించండి. సెల్ : 9666199661
AJW-554

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

CHANGE OF NAME
★ I, VENKANNA MYAKA (Old Name), H.No: 55-4-664, Padmavathi Nagar Colony, Erragattugutta, Hasanparthy, Hanumakonda, T.G., Have Changed my Name From VENKANNA MYAKA to VENKAT REDDY MYAKA (New Name), S/o. Veera Reddy Myaka in all my Records.
AJW-243503

CHANGE OF NAME
★ I, GANESHKUMAR SIDOJU (Old Name), H.No: 9-45/1, Arepalli, Elkurthy, Gessugonda, Warangal, T.G., Have Changed my Name from GANESHKUMAR SIDOJU to GANESH KUMAR SIDDOJU (New Name), S/o. Veeraraghavulu Siddoju in all my Records.
AJW-243503

CHANGE OF NAME
★ I, KAILASH CHOWDARY (Old Name), H.No: 23-6-170/V-19, Temple Tree Villas, Shayampet, Hanumakonda, T.G., Have Changed my name from KAILASH CHOWDARY to KAILASH CHAUDHARY (New Name) S/o. Nandlal Chaudhary in all my Records
AJW-243503

శ్రీరాజరాజేశ్వర హోమియో క్లీనిక్
★ సంతానం కావాలా ? హోమియో వైద్య చికిత్సకై సంప్ర॥ 36 సం॥ల BHMS డా॥ CH. జితేందర్ BHMS (శ్రీరాజరాజేశ్వర హోమియో క్లీనిక్ Opp: న్యూ బస్టాండ్. హన్మకొండ. సం॥ప్ర॥ 9849117394
AJW-7676

ఎలర్జీ వ్యాధులు సతాయిస్తున్నాయా
★ నిరంతరం చర్మం,దురద రావడం తరుచుగా తుమ్ములు రావడం, కళ్లలో మంటగా ఉంటె సంప్ర॥ డా॥ పావుశెట్టి శ్రీధర్, హోమియో ఫిజీషియన్, న్యూబస్టాండ్, బాలసముద్రం రోడ్, ఫైర్ స్టేషన్ ఎదురుగా హన్మకొండ. సం॥ప్ర॥ 9959638214
AJW-7677

PROPERTY FOR SALE
★ 300 sq.yds Open Plot For Sale in Chintal. Warangal. Contact Phone No. 9573999953 / 9848767271
AJH-3011

COMMERCIAL BUILDING FOR SALE
★ THREE FLOOR BUILDING 4000 SQ.FT CONSTRUCTED WITH ALL FACILITIES SITUATTED AT RANISATI COLONY, NEAR GANDHI CHOWK, NEAR MAIN ROAD, ADILABAD, TG, FOR SALE SUITABLE FOR COMMERCIAL USE CELL : 9823841533.
AJZ-247049

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ 9985400013 8978510273 9985411677
వరంగల్ 9949638376 9985408173
జనగామ 9866431354
మహబూబాబాద్ 9985418040
తొర్రూర్ 9985418040
నర్సంపేట 9949638376
భూపాలపల్లి 9985401232
పరకాల 9985401232

తేనె ఉత్పత్తితో స్వావలంబన సాధించాలి

● సింగరేణి సీఎండీ బలరాం నాయక్

● ఓసీ ప్రభావిత మహిళలకు తేనెటీగల పెంపకం బాక్సుల పంపిణీ

కృష్ణకాలనీ, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): తేనె ఉత్పత్తితో మహిళలు స్వావలంబన సాధించాలని సింగరేణి సీఎండీ ఎన్. బలరాం నాయక్ అన్నారు. ఓసీ-2 ప్రభావిత గ్రామమైన గడ్డిగానిపల్లిలోని మహిళలకు తేనెటీగల పెంపకం బాక్సుల పంపిణీ కార్యక్రమాన్ని భూపాలపల్లి సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూర్‌నగర్‌లో ఉన్న ఇల్లందుక్లబ్ హౌజ్‌లో శనివారం నిర్వహించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి సింగరేణి సీఎండీ బలరాం నాయక్ పంపిణీ చే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో స్వచ్ఛమైన తేనె దొరకడం అరుదని, చాల్లా చోట్ల కల్తీ మాత్రమే దొరుకుతోందని అన్నారు. ఒరిజినల్ తేనె భూపాలపల్లిలో దొరుకుతుందనే పేరు తీసుకురావాలని సూచించారు. సింగరేణి వ్యాప్తంగా మొట్టమొదటిసారిగా కొత్తగూడెం, భూపాలపల్లిలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. సింగరేణి ప్రభావిత ప్రాంతవాసులకు ఉపాధి మార్గాల్ని చూపెట్టడంలో భాగంగా చేపట్టామని అన్నారు.

తేనెటీగల పెంపకం ద్వారా అధిక లాభాలు గడించొచ్చని అన్నారు. స్వచ్ఛమైన తేనే తీస్తే కిలోకు రూ.2వేల నుంచి రూ.3వేల వరకు కూడా విక్రయించవచ్చునని, మార్కెటింగ్ మార్గాలను కూడా తామే చూపిస్తామని వివరించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి సింగరేణి సీఎస్‌ఆర్, డీఎంఎఫ్‌టీ నిధులు అధికంగా కేటాయించాలని సీఎండీని కోరారు. ఈ కార్యక్రమం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి నేతృత్వంలో జరగ్గా డైరెక్టర్ ఎల్.వి.సూర్యనారాయణ, ఎన్విరాన్‌మెంటల్ జీఎం సైదులు, ఆయా యూనియన్ల నాయకులు కొరిమి రాజ్‌కుమార్, పసునూటి రాజేందర్, నజీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు తేనెటీగల పెంపకం బాక్సులను అందిస్తున్న సీఎండీ, ఎమ్మెల్యే, కలెక్టర్

యూరియా కోసం క్యూలో సొమ్మసిల్లిన రైతు

లింగాలఘణపురం, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): యూరియా కోసం లైన్‌లో నిలబడ్డ రైతు సొమ్మసిల్లి కిందపడిపోయిన ఘటన శనివారం వనపర్తిలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం. వనపర్తి గ్రామ పంచాయతీ పరిధిలోని నేలమ్మ వ్యవసాయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మూడు రోజుల క్రితం రైతులకు యూరియా పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వడ్డిచర్లకు చెందిన 60 ఏళ్ల పైబడిన గండి దేవయ్య అనే రైతు యూరియా సంచి కోసం క్యూలైన్‌లో నిలబడి అకస్మాత్తుగా సొమ్మసిల్లి కిందపడిపోయాడు. వెంటనే గమనించిన మిగతా రైతులు కిందపడ్డ దేవయ్యను అక్కడి నుంచి నీడప్రదేశానికి తీసుకెళ్లారు. నిర్వాహకుల ఆధ్వర్యంలో ప్రాథమిక చికిత్స నిర్వహించగా కాసేపటికి దేవయ్య కోలుకోవడంతో యూరియా సంచులను ఇచ్చి ఇంటికి పంపించారు.



సొమ్మసిల్లి కిందపడ్డరైతు దేవయ్య

గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు

● ఇద్దరు నిందితుల అరెస్టు



నిందితుల అరెస్టును చూపిస్తున్న సీఐ, ఎస్సై

మంగపేట, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా తరలిపోతున్న గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకొని ఇద్దరిని అరెస్టు చేశారు. ఈ మేరకు ఏటూరునాగారం సీఐ అనుముల శ్రీనివాస్, మంగపేట ఎస్సై టి.వి.ఆర్. సూరి తెలిపారు. మంగపేట పోలీస్‌స్టేషన్‌లో శనివార ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం మంగపేట మండలం బ్రాహ్మణపల్లి ఫారెస్టు చెక్‌పోస్టు వద్ద పోలీసులు తనిఖీలు చేపడుతుండగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సీలేరు నుంచి గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు తారసపడ్డారు. సతీష్, సాగర్, కలీం, దుర్గాప్రసాద్, శ్రీనాథ్ బృందంగా ఏర్పడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సీలేరు నుంచి గంజాయిని రవాణా చేస్తున్నారు. మంగపేట మండలంలోని రమణక్కపేటకు చెందిన శ్రీను అనే వ్యక్తికి విక్రయించడానికి దుర్గాప్రసాద్, శ్రీనాథ్ ఆటోలో వస్తుండగా పోలీసులకు పట్టుబడ్డారు. వారి 1,820 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ. 90 వేలు ఉంటుందని సీఐ తెలిపారు.



ఒగ్గుడోలు కళాప్రదర్శన చేస్తున్న రవికుమార్ బృందం

విశాఖ తీరాన ఎగసిన ఒగ్గుడోలు విన్యాసం

లింగాలఘణపురం, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): వైజాగ్ కేంద్రంగా జరిగిన వైశాఖీ జాతీయ నృత్యోత్సవ ప్రారంభ వేడుకల్లో తెలంగాణ ఒగ్గుడోలు విన్యాసం అలలై ఎగసిపడింది. శనివారం విశాఖపట్నం కళాభారతి ఆడిటోరియం వేదికగా నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రత్యేక ఆతిథ్య ప్రదర్శనగా ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ జాతీయ పురస్కార గ్రహీత డాక్టర్ చౌదరిపల్లి రవికుమార్ ఒగ్గుడోలు బృందానికి ప్రత్యేక ఆహ్వానం అందింది. దీంతో 21 మంది కోడె ఒగ్గులతో అబ్బురపరిచే నృత్యాలు, ఒళ్లు గగుర్పొడిచే విన్యాసాలు విశాఖ సభికులను అలరించాయి. డాక్టర్ రవికుమార్‌కు వైశాఖీ యువపురస్కారంతో ఘనంగా సత్కరించారు. రిటైర్డ్ ఐఆర్‌ఎస్ రవిశంకర్ నారాయణ, ఇన్‌కంట్యాక్స్ రిటైర్డుచీఫ్ కమిషనర్ మహ్మద్ అలీ, కళాభారతి నిర్వాహకులు డాక్టర్ జీకేడీ ప్రసాద్, విక్రమ్ గౌడ్, కళాకృష్ణ పాల్గొన్నారు.

కొండెక్కిన కొబ్బరికాయ ధర

వెంకటాపూర్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): దైవారాధనలో కొబ్బరికాయకు ఉన్న విశిష్టత ఏమిటో తెలిసిందే. అలాంటి కొబ్బరికాయకు ఎన్నడూలేనంత రికార్డు ధర మార్కెట్‌లో పలుకుతోంది. బహిరంగ మార్కెట్‌లో సాధారణ కొబ్బరికాయ రూ.40నుంచి రూ.50వరకు పలుకుతోంది. ఆరునెలల క్రితం వరకు రూ.20 నుంచి రూ.30వరకు పలికిన ధర ప్రస్తుతం పెరగడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా మార్కెట్‌లో కొబ్బరి ఉత్పత్తులైన కుడుకలు కిలో రూ.330నుంచి రూ.350వరకు, వంటలకు ఉపయోగించే కొబ్బరిపొడి కిలో రూ.400వరకు పలుకుతున్నట్లు తెలుస్తోంది. కొబ్బరికాయలు పండించే రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడులో కొబ్బరి దిగుబడి భారీగా పడిపోవడం, డిమాండ్‌కు సరిపడా సరఫరా లేకపోవడంతో ధరలు పెరిగాయని వ్యాపారులు పేర్కొంటున్నారు. ఇంటి వాకిళ్లు ఊడ్చుకునే కొబ్బరిపుల్లల చీపుర్లు సైతం ఒక్కొక్కటి రూ.35 నుంచి రూ.40కి చేరడం విశేషం. గతేడాది మేలో 1000 కొబ్బరికాయల లాటు రూ.12వేలు పలుకగా ఈ ఏడాది రూ.22వేల నుంచి రూ.25వేల వరకు పలుకుతున్నట్లు సమాచారం.

15, 16 తేదీల్లో డిగ్రీలో స్పాట్ అడ్మిషన్లు

జనగామ కల్చరల్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): జనగామలోని ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 15, 16 తేదీల్లో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ఉత్తీర్ణత కలిగి డిగ్రీలో ఇప్పటి వరకు ప్రవేశం పొందనివారు కళాశాలకు నేరుగా వచ్చి డిగ్రీలో అడ్మిషన్ పొందవచ్చన్నారు. స్పాట్ అడ్మిషన్ కొరకు ఒరిజినల్స్ పదవ తరగతి మెమో, ఇంటర్ మెమో, కుల, ఆదాయ ధ్రువీకరణ తీసుకు రావాలన్నారు.

కోటపై పట్టింపేది ?


తాటికొండ ఖిలాగుట్టలోని బురుజు

- తాటికొండ పాపన్న కోటలో అద్భుత కట్టడాలు
- పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడంలో నిర్లక్ష్యం
- కాలగర్భంలో కలుస్తున్న కట్టడాలు
- శిథిలమవుతున్నా చలించని సర్కారు

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): బహుజనుల నాయకుడు, పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న నిర్మించిన కోట రోజు రోజుకూ శిథిలమవుతోంది. జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని తాటికొండ గ్రామంలో గుట్ట పైన గుట్ట దిగువన పాపన్న నిర్మించిన కోట గోడలు, గడీ కాలక్రమేణ శిథిలావస్థకు చేరుతున్నాయి. శిథిలమవుతున్న కట్టడాలను పునరుద్ధరిస్తే ఈ ప్రాంతం పర్యాటకంగా విరాజిల్లుతుందని ప్రజలు కోరుతున్నారు. పాపన్నకోటను పర్యాటక కేంద్రంగా మార్చే దిశగా 2019 అక్టోబరులో వరంగల్ నిట్ ప్రొఫెసర్, సివిల్ ఇంజనీర్ కామేశ్వరరావు ఆధ్వర్యంలోని ఇంజనీర్ల బృందం కోటను పూర్తిస్థాయిలో పర్యటించి అభివృద్ధి చేయడానికి నివేదిక రూపొందించి అప్పటి ప్రభుత్వానికి నివేదించారు. తర్వాత అప్పటి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను గ్రామ నాయకులు కలిసి కోటను అభివృద్ధి చేయాలని వినతిపత్రం అందించారు. మంత్రి ఆదేశాల మేరకు పురావస్తు శాఖ అధికారులు 2021 జూలై 9న కోటను సందర్శించి కోట అభివృద్ధికి చేయాల్సిన పనులకు ఎస్టిమేషన్‌లు తయారు చేసుకొని వెళ్లారు. పురావస్తుశాఖ అధికారులు వచ్చి వెళ్లి నాలుగేళ్లు పూర్తి కావస్తున్నా కోటను పట్టించుకున్న నాథుడే లేకుండా పోయారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం చారిత్రక కట్టడాలను పర్యాటక కేంద్రంగా గుర్తిస్తామని చెప్పి నివేదికలు తయారు చేయించి, చివరకు మొండిచేయి చూపెట్టింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైన పాపన్న కోటను అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరుతున్నారు.

తాటికొండలో జన్మించిన పాపన్న..

పరిడాల రామారావు 1948లో రాసిన సర్వాయి పాపడు అనే పుస్తకంలో పాపన్న తాటికొండలో జన్మించినట్లు పేర్కొన్నారు. 1972లో జగ్గయ్య, విజయ నిర్మల నటించిన శభాష్ పాపన్న చిత్రంలో బుర్రకథ ప్రదర్శన సన్నివేశంలో పాపన్న పుల్గామ్ అనే గ్రామంలోని తన అమ్మమ్మ ఇంట్లో జన్మించి, స్వగ్రామమైన తాటికొండలో పెరిగినట్టు వివరించారు. ఎస్‌ఎం ప్రాన్‌రావు రాసిన ప్రజాజ్యోతి పాపన్న (సర్వాయి పాపన్న చారిత్రక ఆధారిత నవల) పుస్తకంలో తాటికొండను కేంద్రంగా చేసుకొని స్వగ్రామంలో రాజ్య విస్తరణను పాపన్న చేసినట్లు రాసి ఉంది. ఇప్పటికి తాటికొండలోని ఖిలాగుట్ట పైన, దిగువన పాపన్న రాజ్యా విస్తరణకు సంబంధించిన అనేక ఆధారాలు నేటికి కనిపిస్తున్నాయి.

కోటలో అద్భుతమైన కట్టడాలు

16వ శతాబ్దంలో మొగలాయి చక్రవర్తులను గడగడలాడించిన స్వయంపాలన కోసం కుతుబ్‌షాహీలను ఎదిరించి ప్రత్యేక రాజ్యాన్ని స్థాపించి భారతదేశ చరిత్రలోనే తొలి బహుజనుల పాలకుడిగా సర్వాయి పాపన్న నిలిచాడు. సముద్ర మట్టానికి సుమారు మూడు వేల అడుగుల ఎత్తున పాపన్న తన రాజ్యాన్ని నిర్మించడం విశేషంగా చెప్పుకోవచ్చు. గుట్ట పైన అద్భుతమైన కట్టడాలున్నాయి. శత్రు రాజ్యాలపై దాడులు చేసేందుకు సైనిక బలగాలను మోహరించేందుకు అనువైన ప్రాంతాన్ని ఎంచుకోవడంలో భాగంగానే తాటికొండ గ్రామాన్ని ఎంచుకున్నాడని చరిత్రకారులు చెబుతున్నారు. మొగల్ సైన్యాన్ని ఎదుర్కోవడానికి గుట్ట దిగువన 500 ఎకరాల స్థలంలో ఆయుధ కర్మాగారాన్ని ఏర్పర్చి ఇక్కడ లభ్యమయ్యే చిట్టిరాళ్లను కరిగించి ఇనుపగుండ్లను రూపొందించి వాటితో శత్రుమూకల పై దాడులు చేసి ప్రజలకు అండగా పాపన్న నిలిచాడు. గుట్ట పైన నిర్మించిన కోట వద్దకు వెళ్లడానికి రాతి కట్టడాలను ఏర్పాటు చేసి ప్రవేశ ద్వారాలు దాటనిదే ముందుకు వెళ్లకుండా ఉన్న నిర్మాణం తీరు చూడముచ్చటగా ఉంది. గుట్టపైన విభిన్న రకాల ఏడు గుండాలు నేటికి ప్రత్యేకతను సంతరించుకుంటున్నాయి. గుట్టపై 100 ఎకరాల విస్తీర్ణంతో చదునైన ప్రదేశం విస్తరించి ఉంది. గుట్ట పైన శివలింగాలు దర్శనమిస్తున్నాయి.

శివాజీకి సమకాలికుడిగా గుర్తింపు ఉన్నా..

ఛత్రపతి శివాజీ సమకాలికుడైన పాపన్నకు శివాజీకి ఇచ్చిన గుర్తింపును నేటికీ దక్కడం లేదని చరిత్రకారులు చెబుతున్నారు. 1874లో ఇంగ్లాండ్ రచయిత జేఏ బోయేల్ ఇండియన్ ఆంటీ క్యూరీ ఇంగ్లిష్ దిన పత్రికలో పాపన్న తాటికొండలో జన్మించినట్లుగా తన వ్యాసంలో ప్రచురించినప్పటికీ ఇక్కడ జన్మించలేదని పాపన్న చరిత్రను వక్రీకరిస్తున్నారని గ్రామానికి చెందిన వారు వివరిస్తున్నారు. రజాకార్ల దోపిడి నుంచి ప్రజలను రక్షించుకోవడానికి ఖిలాషాపూర్‌లో కోటను నిర్మించాడనే నానుడి ఉందన్నారు.


ఖిలాగుట్ట పైన ఉన్న పురాతన నీటి కోనేరు

కోటను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలి

చల్లా సుధీర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ



చరిత్రకు నిలువుటద్ధంగా నిలుస్తున్న తాటికొండ కోటను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలి. త్వరలోనే సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి కోరుతాం. వీర యోధుడు పాపన్న కీర్తిని నలు దిశలా చాటేలా తగు చర్యలు తీసుకుంటాం. కోట దిగువన గల 5ఎకరాల స్థలంలో చిల్డ్రన్స్ పార్కు ఏర్పాటు చేసి సర్దార్ పాపన్న పార్కుగా నామకరణం చేశాం.

సర్దార్ పాపన్న చరిత్రను వక్రీకరించడం సరికాదు..

ఉబ్బని భిక్షపతి, రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు



సర్వాయి పాపన్న తాటికొండ వాస్తవ్యుడైనప్పటికి, ఆయన చరిత్రను కొందరు వక్రీకరిస్తూ తప్పుడు సమాచారం రాస్తున్నారు. నిజానికి పాపన్న జన్మస్థలం తాటికొండ గ్రామమే. కోటకు మరమ్మతులు చేసి భవిష్యత్తు తరాలకు తెలిసేలా పర్యాటకశాఖ కృషి చేయాలి. ఎంతో ఘన చరిత్ర కల్గిన పాపన్నకు సరైన గుర్తింపును తీసుకురావాలి.


ఉమ్మడి వరంగల్ జట్లను అభినందిస్తున్న జంగా రాఘవరెడ్డి, అరూరి రమేశ్

క్రీడాభివృద్ధికి ప్రభుత్వం చేయూత

- రాష్ట్ర ఆయిల్ సీడ్స్ అభివృద్ధి సంస్థ చైర్మన్ జంగా రాఘవరెడ్డి
- ప్రతిభతో ఉన్నత స్థితికి ఎదగాలి : మాజీ ఎమ్మెల్యే అరూరి
- కూనూరులో రాష్ట్రస్థాయి క్రీడలు ప్రారంభం

జఫర్‌గడ్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేయూతనందిస్తోందని రాష్ట్ర కో-ఆపరేటివ్, ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్, ఖోఖో అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. తెలంగాణ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి 44వ సబ్ జూనియర్ బాలబాలికల బాల్ బ్యాడ్మింటన్ పోటీలు శనివారం జనగామ జిల్లా జఫర్‌గడ్ మండలం కూనూరులో ప్రారంభమయ్యాయి. జడ్పీ హైస్కూల్‌లో టోర్నమెంట్ కన్వీనర్ గాదెపాక అయోధ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా రాఘవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ క్రీడల అభివృద్ధికి నిధులు వెచ్చించడంతో పాటు క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు వారిని ప్రోత్సహిస్తోందన్నారు. గత ప్రభుత్వం క్రీడా రంగాన్ని విస్మరించిందన్నారు. శారీరక వ్యాయామం, క్రీడల్లో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు, ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుచుకునేందుకు ఈ క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. విద్యార్థులు తమ క్రీడా ప్రతిభను చాటుకోవాలన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలను గ్రామీణ ప్రాంతంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. క్రీడలపై తమ ఆసక్తిని పెంచుకోవాలన్నారు. ప్రాథమిక స్థాయి నుంచే క్రమశిక్షణ, పట్టుదలతో క్రీడల్లో నైపుణ్యాన్ని ప్రదర్శించాలన్నారు.

కాగా, శని, ఆదివారాల్లో రెండు రోజుల పాటు జరిగే ఈ క్రీడా పోటీలను జంగా రాఘవరెడ్డి, ఆరూరి రమేశ్‌లు ప్రారంభించారు. క్రీడల్లో పాల్గొనేందుకు విచ్చేసిన ఆయా ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడాకారులను వారు కలిసి అభినందించారు. కాగా, తొలిరోజు పోటీల్లో మెదక్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, అదిలాబాద్, వరంగల్, ఖమ్మం, నల్గొండ, బాలుర, బాలికల జట్లు విజయం సాధించినట్లు క్రీడా నిర్వాహకులు తెలిపారు. సమావేశంలో డీఎస్‌డీవో వెంకటరెడ్డి, తెలంగాణ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బంగారప్ప, రమణ, సహకార సొసైటీ చైర్మన్ టి.కరుణాకర్‌రావు, అసోసియేషన్ ఉమ్మడి జిల్లా కోశాధికారి కాటం రాజిరెడ్డి, జిల్లా కార్యదర్శి నీరటి ప్రభాకర్, హెచ్‌ఎంలు పర్వేజ్, సురేందర్‌రెడ్డి, ప్రతినిధులు కాటం లక్ష్మారెడ్డి, వాసుదేవరావు, ముచ్చ భాస్కర్‌రెడ్డి, నెల్లుట్ల అజయ్‌కుమార్, ఎస్.శ్రీనివాస్, నరహరి, పీడీ సాయికుమార్, అన్నెబోయిన భిక్షపతి, బి.పెద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికార పార్టీలో మళ్లీ లొల్లి

- భద్రకాళి ఆలయ ధర్మకర్తలుగా మూగ శ్రీనివాస్, ఎస్.శ్రీధర్‌రావు నియామకంపై వివాదం
- మంత్రి సురేఖ, ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి పరస్పర విమర్శలు
- వారిద్దరూ 'తమ మనుషులు' కాదని ఎవరికి వారు వెల్లడి
- నేడు ఆలయంలో ప్రమాణ స్వీకారం

వరంగల్ కల్చరల్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ప్రసిద్ధ భద్రకాళి ఆలయంలో తాజాగా జరిగిన ఇద్దరు ధర్మకర్తల నియామకం.. అధికార పార్టీలో రాజకీయ పోరుకు తెరలేపింది. ఈ విషయంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వరంగల్ తూర్పు నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహిస్తున్న మంత్రి కొండా సురేఖ పరస్పర విమర్శలు గుప్పించుకుంటున్నారు. భద్రకాళి ఆలయానికి ఇప్పటికే 12 మందితో ధర్మకర్తల మండలి ఉండగా, గత బుధవారం (ఈ నెల 10న) మూగ శ్రీనివాస్, ఎస్.శ్రీధర్‌రావు అనే మరో ఇద్దరు వ్యక్తులను ధర్మకర్తలుగా నియమిస్తూ దేవాదాయశాఖ కమిషనర్ శైలజ రామయ్యార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో శుక్రవారం అమ్మవారి దర్శనానికి వచ్చిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. తన నియోజకవర్గ పరిధిలో వున్న దేవాలయానికి తనకు తెలియకుండా ధర్మకర్తలను నియమించడం ఏమిటని ప్రశ్నించారు. 'ఇది మంచి పద్ధతి కాదు.. ఎవరి లిమిట్స్‌లో వారు ఉండాలి..' అని వ్యాఖ్యానించారు. పరోక్షంగా మంత్రి సురేఖను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేసినట్టు ప్రచారం జరగడంతో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. దీంతో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో శనివారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి కొండా సురేఖ.... ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి వ్యాఖ్యలపై స్పందించారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న తనకు ఇద్దరు ధర్మకర్తలను నియమించుకునే స్వేచ్ఛ లేదా.. అని ప్రశ్నించారు. 'అయినా ధర్మకర్తలుగా నియమితులైన ఆ ఇద్దరు వ్యక్తులు నా మనుషులు కాదు.. అధిష్టానం సూచించిన వారినే ధర్మకర్తలుగా నియమించడం జరిగింది..' అని తెలిపారు. రాజేందర్‌రెడ్డి అదృష్టం కొద్దీ గెలిచాడని ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి.

అటు ఎమ్మెల్యే, ఇటు మంత్రి.. ఆ ఇద్దరు ధర్మకర్తలు తమ మనుషులు కాదని చెబుతుండటంతో వీరు ఏ 'కోటా'లో నియమితులైనట్టు అని పార్టీ శ్రేణులు చర్చించుకుంటున్నాయి. మూగ శ్రీనివాస్ గతంలో 'కుడా' చైర్మన్‌గా వ్యవహరించిన మూగా రామ్మోహన్ సోదరుడు కాగా, శ్రీధర్‌రావు కాంగ్రెస్ సీనియర్ నేత కొండపల్లి దయాసాగర్‌రావుకు దగ్గరి బంధువని తెలిసింది.

నేడు ప్రమాణ స్వీకారం

ఇద్దరు ధర్మకర్తల నియామకంపై మాటల మంటలు చెలరేగుతుండగానే.. వారిచే ఆదివారం ప్రమాణ స్వీకారం చేయించాలని దేవాదాయ శాఖ నుంచి శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ కావడం విశేషం. ఎమ్మెల్యే, మంత్రి మధ్య వివాదంతో ఇద్దరు ధర్మకర్తల నియామకాన్ని పెండింగ్‌లో పెట్టినట్టు ప్రచారం జరిగింది. కానీ రాత్రి వచ్చిన ఉత్తర్వులతో ఆ ప్రచారానికి తెరపడింది.

భద్రకాళి చెంతన సద్దుల బతుకమ్మ

- మాడ వీధుల మైదానంలో నిర్వహించే యోచన
- ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు

వరంగల్ కల్చరల్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ప్రపంచ వ్యాప్తంగా పూల పండుగగా ప్రాచుర్యం పొందిన బతుకమ్మ వేడుకలను మహిళలు భక్తిశ్రద్ధలతో యేటా తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటారు. ఆఖరి రోజు పిండి వంటలతో చేసిన సద్దులతో పెద్ద బతుకమ్మలను పేర్చి సద్దుల బతుకమ్మగా పిలుచుకుంటూ చెరువు ప్రాంతాలకు వెళ్లి ఆట పాటలతో కొలుస్తారు. అయితే ఈసారి వేడుకలను భద్రకాళి అమ్మవారి దేవాలయ ప్రాంగణం చుట్టూ నిర్మిస్తున్న మాడవీధుల్లో నిర్వహించుకునే విధంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అధికారులకు ఆదేశించినట్లు సమాచారం. ఆలయ ప్రాంగణం చుట్టూ నాలుగు వరుసల్లో మాడవీధులు నిర్మిస్తున్నందున వేలాది మందితో బతుకమ్మ వేడుకలు నిర్వహించుకోవడానికి ఇదే అనువైన స్థలంగా భావించి ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులోభాగంగా శనివారం మాడవీధుల ప్రాంగణాన్ని కుడా, మున్సిపల్ అధికారులు, ఇంజనీర్లు పరిశీలించారు. అష్టమి రోజున జగన్మాత జన్మించింది. ఆ రోజునే దుర్గాష్టమిగా పిలుస్తూ జగన్మాతైన భద్రకాళి మాత జన్మదినం కావడంతో అమ్మవారికి సద్దులతో సకల జనులు పూజలు నిర్వహిస్తారు. అమ్మవారిని భద్రకాళి, బతుకమ్మ, భద్రమ్మ ఇత్యాది పేర్లతో పిలుస్తారు. అందుకే భద్రకాళి అమ్మవారు పుట్టిన రోజున సద్దుల బతుకమ్మ పండుగను నిర్వహిస్తారు.

30న సద్దుల బతుకమ్మ

నవరాత్రుల్లో ఒక్కోసారి పది రోజులు వస్తాయి. ఒక్కోసారి ఎనిమిది రోజులు కూడా వస్తాయి. ఈసారి సద్దుల బతుకమ్మ తిథి రెండు రోజులు వచ్చినందున బతుకమ్మ పండుగను ఈ నెల 30న జరుపుకోవడం శ్రేయస్కరమని భద్రకాళి దేవస్థానం ప్రధానార్చకుడు భద్రకాళి శేషు తెలిపారు. భద్రకాళి అమ్మవారు జన్మించిన రోజు పుష్పాలపై అమ్మవారిని ఆరాధించే సంస్కృతి ఉందని శృంగేరి పీఠాధిపతులు విద్యారణ్యస్వామి తెలిపారు. ఇదే విషయాన్ని సుప్రసిద్ధ పండితులు బ్రహ్మీ భూత హంసానంద నాథ దీక్ష నామచితులు కూడా స్పష్టం చేశారు.


మాడవీధుల ప్రాంగణం

రాళ్లను ఎందుకు పూజిస్తారు ?

- వేయిస్తంభాల గుడిలో విశాఖ మహిళల వ్యాఖ్యల కలకలం
- ఘర్షణకు దిగిన భక్తులు
- కౌన్సెలింగ్ ఇచ్చి వదిలేసిన పోలీసులు

వరంగల్ క్రైం, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): వేయిస్తంభాల ఆలయ సందర్శనకు వచ్చిన విశాఖపట్నంకు చెందిన ఇద్దరు మహిళల తీరు ఉద్రిక్తతకు దారి తీసింది. హిందూ దేవుళ్లను కించపరుస్తూ వ్యాఖ్యలు చేశారంటూ స్థానిక భక్తులు గొడవకు దిగడంతో కలకలం రేగింది. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నంకు చెందిన ఇద్దరు మహిళలు కరుణాపురం చర్చిలో ప్రార్థనలకు హాజరై శనివారం సాయంత్రం వేయిస్తంభాల ఆలయానికి వచ్చారు. ఈ క్రమంలో వారు ఆలయ ఆవరణలో తిరుగుతూ 'రాళ్లను ఎందుకు పూజిస్తారు? బొట్టు ఎందుకు పెట్టుకుంటారు..?' అంటూ మహిళా భక్తులను ఉద్దేశించి అవహేళనగా మాట్లాడినట్టు చెబుతున్నారు.

దీంతో కోపోద్రిక్తులైన భక్తులు సదరు మహిళలతో ఘర్షణ పడుతుండగా స్థానికుల సమాచారంతో విశ్వ హిందూ పరిషత్ నాయకులు వచ్చారు. వారి రాకతో ఘర్షణ తీవ్రమవుతుండటంతో గుర్తుతెలియని వ్యక్తులు డయల్ 100కు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఇరువర్గాలను ఆదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు.

కాగా, ఈ విషయమై హనుమకొండ సీఐ శివకుమార్‌ను వివరణ కోరగా.. వీహెచ్‌పీ కార్యకర్త సందీప్ ఫిర్యాదు మేరకు మహిళలను విచారించామని, కరుణాపురంలో మూడు రోజులుగా ప్రార్థనలో ఉన్నామని, వైజాగ్ వెళ్లేముందు టూరిస్టు ప్రాంతమైన వేయిస్తంభాల ఆలయాన్ని చూద్దామని వచ్చామని తెలిపారన్నారు.

తమకేమీ తెలియదని, అందరూ గేటులోపలికి చెప్పులతో వెళ్తుంటే తాము కూడా వెళ్లామని, ఎలాంటి మత ప్రచారం చేయలేదని చెప్పారని సీఐ వెల్లడించారు. వారికి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించామని సీఐ తెలిపారు.

చట్టాలపై సమగ్ర అవగాహన ఉండాలి


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న హైకోర్టు జడ్జి జస్టిస్ లక్ష్మణ్

- అవినీతి కేసుల చట్టాల సింపోజియన్‌లో హైకోర్టు జడ్జి జస్టిస్ కె.లక్ష్మణ్

వరంగల్ లీగల్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): న్యాయవాదులకు అన్ని చట్టాలపై సమగ్రమైన అవగాహన ఉండాలని, అప్పుడే కక్షిదారు లకు సరైన న్యాయం అందించగలుగుతామని హనుమకొండ, వరంగల్ జిల్లాల పోర్ట్‌పోలియో జడ్జి హైకోర్టు జడ్జి జస్టిస్ కె.లక్ష్మణ్ అన్నారు. ము ఖ్యంగా యువ న్యాయవాదులు చట్టాలను పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి కోర్టులో కేసులు వాదించాలని ఆయన సూచించారు. శనివారం తె లంగాణ న్యాయవాద పరిషత్ ఏర్పాటుచేసిన అవినీతి నిరోధక చట్టాలు ప్రాక్టీస్ ప్రొసీజర్ సింపోజియన్‌లో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. అవినీతి కేసులతో సహా అన్ని కేసుల్లో న్యాయవాదులు మెళకువలు నేర్చు కోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంతానం కమి టీ సిఫారసుల మేరకు 1988లో అవినీతి నిరోధక చట్టం ఏర్పాటైందని ఆయన అన్నారు. దేశ వ్యాప్తంగా 62 శాతం అధికారులు ప్రత్యక్షంగా, పరోక్షంగా అవినీతికి పాల్పడుతున్నట్లు కమిటీ సూచించింది. అదే విధంగా ప్రపంచ వ్యాప్తంగా 180 దేశాల్లో 93వ స్థానం భారతదేశానిదని, దీని ని బట్టి దేశం అవినీతి ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోందని హైకోర్టు జడ్జి అన్నారు. అవినీతి నిరోధక చట్టంలో మొత్తం 31 సెక్షన్లు ఉన్నాయని, ప్రతీ సెక్షన్ గురించి న్యాయవాదులకు హైకోర్టు జడ్జి వాటి ప్రాధాన్యతను వివరించారు. అవినీతి నిరోధక కేసులు పరిష్కరించేటప్పుడు న్యాయవా దులు చట్టంలో పొందుపర్చిన సెక్షన్లన్నింటిమీద తర్ఫీదు పొందాలని, దానికోసం నిరంతరం కేరళలోలాగా స్టడీ సర్కిల్ నిర్వహించాలని హైకోర్టు జడ్జి సూచించారు.

ఈ కార్యక్రమంలో న్యాయవాద పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.ప్రభాక రెడ్డి, ప్రధాన కార్యదర్శి సెంసాని సునిల్, హనుమకొండ, వరంగల్ జిల్లాల యూనిట్ అధ్యక్షుడు చొల్లేటి రామకృష్ణ, వల్లెపురెడ్డి మురళీధర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాతంగి రమేష్‌బాబు, హనుమకొండ, వరంగల్ జిల్లాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు పులి సత్యనారాయణ, వలుస సుధీర్, సీనియర్, జూనియర్ మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కేవీకే గుప్త కోర్టు ఫీజు చట్టంపై రచించిన పుస్తకాన్ని హైకోర్టు జడ్జి జస్టిస్ కె.లక్ష్మణ్ ఆవిష్కరించారు.

అమ్మవారి సన్నిధిలో..

వరంగల్ కల్చరల్ (ఆంధ్రజ్యోతి): భద్రకాళి అమ్మవారిని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. లక్ష్మణ్ దర్శించుకున్నారు. శనివారం ఆలయానికి చేరుకున్న ఆయనకు మంగళవాయిద్యాలతో ఆలయ మర్యాదలతో అర్చకులు, ధర్మకర్తలు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో పూజలు చేసిన అనంతరం ప్రధానార్చకుడు భద్రకాళి శేషు ఆయనకు తీర్థ ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల న్యాయమూర్తులు పట్టాభి రామారావు, నిర్మల గీతాంబ, ఆలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, కటకం రాములు, గాదె శ్రవణ్‌కుమార్‌రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, మోత్కూరి మయూరి రామేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

లంబాడీలను ఎస్టీల నుంచి తొలగించాలి


సభలో ఐక్యతను చాటుతున్న నాయకులు

వడ్డెపల్లి, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే వరకు పోరాటం తప్పదని, తమ ప్రాంత నిధులు, నియామకాలు, రిజర్వేషన్లు తమ సామాజిక వర్గానికి చెందే వరకు పోరాడుతామని తెలంగాణ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మేట్ల పాపయ్య దొర అన్నారు. శనివారం హనుమకొండ అశోక కాలనీలోని గిరిజన భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. 1976లో లంబాడీలను ఎస్టీ జాబితాలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ స్వలాభం కోసం అక్రమంగా చేర్చి ఆదివాసీలను అన్యాయం యానికి గురిచేసిందని ఆరోపించారు. 1975 నుంచి 1977 వరకు దేశంలో ఎమర్జెన్సీ ఉన్న కాలంలో దేశ వ్యాప్తంగా చట్టసభలు పనిచేయని కాలంలో లంబాడీలకు చట్టబద్ధత ఏ విధంగా వచ్చిందని ప్రశ్నించారు. స్వాతంత్ర్యానికి పూర్వం 1935లో సైమన్ కమిషన్, 1965లో లోకూర్ కమిటీ ఇచ్చిన నివేదికల ఆధారంగా ఎస్టీలను గుర్తించాలన్నారు. తద్వారా నోటిఫికేషన్ జారీ చేసి రాజ్యాంగంలోని ఆర్టికల్ 342 ప్రకారంగా అసెంబ్లీలో తీర్మానం చేసి దేశ పార్లమెంట్‌లో తీర్మానం అనంతరం రాష్ట్రపతి ఆమోద ముద్రతో ఎస్టీ తెగలలో గుర్తిస్తారని పాపయ్య దొర పేర్కొన్నారు. ఎటువంటి, ఎలాంటి ఆధారాలు లేకుండా 1976లో కలిపిన లంబాడీలు.. ఆదివాసీల రాజకీయ, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కొల్లగొడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ సభలో ఆదివాసీ జేఏసీ రాష్ట్ర ప్రతినిధులు సిద్దబోయిన లక్ష్మీనారాయణ, కోడెం కృష్ణప్రసాద్, చాప బాబుదొర, జేజే రాంబాబు, ప్రొఫెసర్ ఈసం సారయ్య దొర, ధనసరి రమేష్, ఉమ్మడి వరంగల్ జిల్లా జేఏసీ చైర్మన్ దబ్బకట్ల సుమన్, ఇరుప సారయ్య దొర, కొమురం ప్రభాకర్, మడే భిక్షపతి, మహిళా జేఏసీ నాయకురాలు చేలా శమంతకమణి, ఈసం స్వరూప, మహాలక్ష్మి, రాధిక, గంగా పాల్గొన్నారు.

రైలు నుంచి జారిపడి బెంగాల్ కార్మికుడి మృతి

గిర్మాజిపేట, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్న పశ్చిమబెంగాల్ రాష్ట్రానికి చెందిన లాబాన్ కర్మాకర్ (41) ప్రమాదవశాత్తు రైలు నుంచి జారిపడి దుర్మరణం చెందాడు. వరంగల్ జీఆర్‌పీ పోలీసులు తెలిపిన ప్రకారం.. పశ్చిమబెంగాల్ రాష్ట్రం ఉత్తర దినాజ్‌పూర్ జిల్లా చౌదర్ ప్రాంతానికి చెందిన లాబన్ కర్మాకర్ తన బంధువులతో కలిసి వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో భవన నిర్మాణ కార్మికుడిగా పని చేస్తున్నాడు. మూడు రోజుల క్రితం విజయవాడలో ఉన్న బంధువుల వద్దకు వెళ్లి శనివారం ఉదయం శాతవాహన రైలులో తిరిగి వస్తుండగా చింతపల్లి -ఎలుగూరు రైల్వేస్టేషన్‌ల మధ్య రైలు నుంచి జారి పట్టాలపై పడిపోయాడు. ప్రయాణికులు చైన్‌లాగి రైలును నిలిపారు. అతడితో వస్తున్న బంధువులు వెళ్లేసరికే తలకు తీవ్రగాయాలతో లాబాన్ మృతి చెందాడు. వరంగల్ జీఆర్‌పీ హెడ్ కానిస్టేబుల్ పి.రాజు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీకి తరలించారు. పశ్చిమబెంగాల్‌లో ఉన్న అతడి భార్యపిల్లలకు సమాచారం ఇచ్చామని సీఐ పి.సురేందర్ తెలిపారు.


మృతి చెందిన లాబాన్ కర్మాకర్

భారీ వర్షం.. రహదారి ధ్వంసం


గుర్రేవుల ,భూపతిపురం- గ్రామాల మధ్య ధ్వంసమైన రోడ్డు


వరద ప్రవాహంతో కోతకు గురై ప్రమాదకరంగా మారిన కల్వర్టు

కన్నాయిగూడెం, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండల వ్యాప్తంగా శుక్రవారం అర్ధరాత్రి నుంచి భారీ వర్షం కురిసింది. దీంతో వాగులు, వంకలు, ఒర్రెలు పొంగి పొర్లాయి. మండలంలోని భూపతిపురం గ్రామం సమీపంలో ఉన్న గరుగుల పెద్ద చెరువుకు భారీ వరద నీరు వచ్చి చేరడంతో మత్తడి పడి గుర్రేవుల- భూపతిపురం ప్రధాన రహదారిలో రోడ్డు కోతకు గురైంది. రోడ్డు మొత్తం కొట్టుకు పోయింది. వరద ప్రవాహంతో మత్తడి వాగుపై ఉన్న కల్వర్టు బ్రిడ్జి దెబ్బతిని కూలిపోయే దశకు చేరుకుంది. వరద ప్రవాహంతోరెండు గ్రామాల మధ్య రాక పోకలు నిలిచి పోయాయి.

రోడ్డుకు మరమ్మతులు

గుర్రేవుల- భూపతిపురం గ్రామాల మధ్య వరద ప్రవాహానికి రోడ్డు ధ్వంసమై రాకపోకలు నిలిచిపోయాయని మంత్రి సీతక్కకు గ్రామస్థులు తెలపగా ఆమె స్పందించారు. రోడ్డు మరమ్మతులు చేయించాలని కాంగ్రెస్ మండల ఇన్‌చార్జి జాడి రాంబాబును సీతక్క ఆదేశించారు. దీంతో మండల రెవెన్యూ అధికారులకు ఆయన సమాచారం అందించారు. ఆర్‌ఐ గణేష్ ద్వారా రాంబాబు రోడ్డు మరమ్మతులు చేపట్టారు. మొరం పోయించి తెగి పోయిన రోడ్డకు మరమ్మతులు చేయించి గుంతలను పూడ్చి వేసి రాకపోకలు యధావిధిగా కొనసాగేలా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ములుగు మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ప పగిడయ్య, తాజా మాజీ సర్పంచ్ చింజీవి, ఉప సర్పంచ్ ఆలం జంపయ్య, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్, బాబు, నర్సింగరావు, సురేందర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వాజేడు మండలంలో దంచి కొట్టిన వర్షం

వాజేడు, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): మండలంలో వర్షం దంచి కొట్టింది. శుక్రవారం రాత్రి రెండు గంటల పాటు భారీ వర్షం కురవగా శనివారం మధ్యాహ్నం సైతం భారీ వర్షం కురిసింది. రోడ్లు మొత్తం జలమయమయ్యాయి. వరి పంటకు ఈ వర్షం ఎంతగానో ఉపయోగపడగా మిర్చి మొక్కైతలకు మాత్రం అడ్డు తగిలింది. సుమారు 2.5 ఎకరాల్లో మిర్చి పంట నీటి మునిగింది.


వాజేడు-జగన్నాథపురం ప్రధాన రహదారిపై వర్షపు నీరు

వెంకటాపురం మండలంలో 10.65 సెం.మీ వర్షపాతం

ములుగు, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో శనివారం అత్యధికంగా 10.65 సెం.మీల వర్షపాతం నమోదైనట్టు వాతావరణ శాఖ వెల్లడించింది. వాజేడు మండలంలో 6.30 సెం.మీ, వెంకటాపూర్ మండలంలో 2.88 సెం.మీ, గోవిందరావుపేట మండలంలో 2.38 సెం.మీ, ఏటూరునాగారం మండలంలో 2.23 సెం.మీ, మంగపేట మండలంలో 2.05 సెం.మీ, తాడ్వాయి మండలంలో 1.93 సెం.మీ, ములుగు మండలంలో 1.35 సెం.మీ, కన్నాయిగూడెం మండలంలో 0.33 సెం.మీ వర్షం రికార్డు అయ్యింది. అత్యల్పంగా జేడీ మల్లంపల్లిలో 0.5 సెం.మీల వర్షపాతం నమోదైంది.

బెల్ట్ షాపుల నిర్వహణపై ఇంటెలిజెన్స్ ఆరా?

ములుగు టౌన్, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని బెల్ట్ షాపుల నిర్వహణపై ఇంటెలిజెన్స్ అధికారులు ఆరా తీస్తున్నట్టు తెలిసింది. 'బెల్ట్ షాపుల జోరు.. జీవితాలు బేజారు' శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో శనివారం ప్రచురితమైన కథనంపై స్పందించినట్టు సమాచారం. జిల్లాలో బెల్ట్ షాపుల దందా విచ్చలవిడిగా జరుగుతుండటంపై సంబంధిత అధికారులపై కలెక్టర్ దివాకర సీరియస్ అయినట్లు తెలిసింది. ములుగు జిల్లాలో మద్యం షాపు నిర్వాహకులు ఆటోల ద్వారా బెల్టు షాపులకు సరఫరా చేస్తున్నట్టు వస్తున్న ఆరోపణలపై ఎక్సైజ్ శాఖ కమిషన్ కూపీ లాగుతున్నట్టు సమాచారం.

జిల్లా వ్యాప్త ధర్నాలను విజయవంతం చేయండి

తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న రైతుసంఘం జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి

గోవిందరావుపేట, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లాకు సకాలంలో సరిపడా యూరియా అందించాలని, వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16న నిర్వహించే జిల్లా వ్యాప్త ధర్నాలను విజయవంతం చేయాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండలకేంద్రంలో జిల్లా కమిటీ సమావేశం జరగగా ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలో యూరియా లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని, పంట పొలాలను వదిలిపెట్టి ప్రతిరోజు మండలకేంద్రంలో యూరియా కోసం తిరుగుతున్నారని అన్నారు. ఇప్పటికే అనేక పంట పొలాలు యూరియా లేక దిగుబడులు తగ్గుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి సరిపడా యూరియా అందించాలన్నారు. అదేవిధంగా గత యాసంగిలో వడగండ్ల వానతో 80శాతం పంటలు దెబ్బతిని రైతులు పూర్తిగా నష్టపోయారని, వారికి నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. సమస్యల సాధన కోసం ఈనెల 16న నిర్వహించే ధర్నా కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈసమావేశంలో నాయకులు వడకాపురం సారయ్య, ఎమ్డీ.యాకూబ్, గుండు రామస్వామి, కాప కోటేశ్వర్‌రావు, కొట్టెం కృష్ణారావు, క్యాతం సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినుల భద్రతకు చర్యలు తీసుకోవాలి

ఏటూరునాగారం, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ బాలికల హాస్టల్‌లో విద్యార్థినులు సరైన భద్రత లేక ఇబ్బందులు పడుతున్నారని, ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జాగటి రవితేజ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ బాలికల హాస్టల్‌ను ఆయన శనివారం సందర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమై తొమ్మిది నెలలు గడుస్తున్నా హాస్టల్‌లో కనీస సౌకర్యాలు లేవని అన్నారు. హాస్టల్ గదుల్లో చెత్తాచెదారం పేరుకుపోయిందన్నారు. ప్రహరీ శిథిలం కావడంతో విద్యార్థినులకు భద్రత కరువైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు కుమ్మరి నర్సింగరావు, మండల నాయకులు సంతోష్, వంశీ, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులను పర్మనెంట్ చేయాలి : టీడీపీ

ఏటూరునాగారం, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లలో పనిచేస్తున్న దినసరి ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే పర్మనెంట్ చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు చిలువేరు అన్నమయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయం ఎదుట రెండో రోజు సమ్మె కొనసాగుతండగా ఆయన శనివారం సంఘీభావం తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన కార్మికులకు అన్యాయం చేస్తోందని, జీతాలు పెంచాల్సింది పోయి తగ్గిస్తూ జీవో నెంబర్ 64ను విడుదల చేసిందని విమర్శించారు. జీతాలు తగ్గిస్తూ ఇచ్చిన జీవోను రద్దు చేయాలని, ఆరు నెలల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వర్కర్లు సత్యం, సాయం లక్ష్మీనారారణ, మంద స్వప్న, గోడ శాంత, తాటి సూర్యతేజ తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో రోడ్లు నిర్మించాలి: సీపీఐ

ములుగు రూరల్, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): ఏజెన్సీ గ్రామాల్లో నూతన రోడ్లను నిర్మించాలని సీపీఐ మండల ఏజెన్సీ జోన్ కార్యదర్శి మంకిడి కృష్ణయ్య డిమాండ్ చేశారు. పలు ఏజెన్సీ గ్రామాల్లో ఆయన శనివారం పర్యటించారు. జగ్గన్నగూడెం నుంచి ఉటాయిరాంపూర్, పంచోత్కుల పల్లి నుంచి కన్నాయిగూడెం, కొత్తూరు నుంచి పొట్లాపూర్ వరకు సుమారు 19 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు దబ్బకట్ల నర్సయ్య, కల్తి తిరుపతి, సంపత్, గోంది సాంబయ్య, ఆగబోయిన సాంబయ్య పాల్గొన్నారు.

కోతుల బెడదను నివారించాలి

ఏటూరునాగారం, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలో కోతుల బెడదను నివారించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎమ్డీ. దావూద్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ వద్ద సీపీఎం ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం జరిగింది. దావూద్ మాట్లాడుతూ కోతుల నుంచి ప్రజలను, పంట పొలాలను కాపాడాలన్నారు. ఇందుకు హిమాచల్‌ప్రదేశ్ తరహాలో ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు తోకల రవి, మండల కమిటీ సభ్యులు ఎమ్డీ. యాకూబ్, బండారి నర్సింహులు, జాగటి రవితేజ, బాలోజు రమేష్, కంపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయాల ముట్టడిని విజయవంతం చేయాలి : ఎమ్మార్పీఎస్

భూపాలపల్లిటౌన్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పింఛను పెంచాలనే డిమాండ్ చేస్తూ ఈ నెల 15న చేపట్టిన తహసీల్దార్ కార్యాలయాల ముట్టడిని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ రాష్ట్ర నాయకుడు అంబాల చంద్రమౌళి నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని సీఎం రేవంత్‌రెడ్డి నిలబెట్టుకోవాలని అన్నారు. లేకపోతే దశల వారీగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నేముల శ్రీనివాస్, బొల్లిబాబు, రాజేంద్ర, శ్రీనివాస్, సురేష్, అశోక్, రవి, తిరుపతి, భద్రయ్య, చంటి, కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

- మల్హర్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పెన్షన్ల పెంచాలని డిమాండ్ చేస్తూ 15న నిర్వహించే తహసీల్దార్ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేశారపు నరేష్ కోరారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి వృద్ధులు, వితంతువులు, గీత, చేనేత, బీడి కార్మికులు, దివ్యాంగులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.
- వెంకటాపూర్ (ఆంధ్రజ్యోతి): వికలాంగులు, వృద్ధులు, వితంతువులకు పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15న నిర్వహించే తహసీల్దార్ కార్యాలయ ముట్టడిని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ములుగు జిల్లా ఇన్‌చార్జి చాతాళ్ల రమేష్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు వికలాంగులకు రూ.6వేలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, ఇతర పెన్షన్‌దారులకు రూ.4వేలు ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేసిందని విమర్శించారు.

బాధిత కుటుంబాలకు మధు పరామర్శ


తాడిచర్లలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న పుట్ట మధు

మల్హర్, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రమైన తాడిచర్లలో ఇటీవల మృతి చెందిన సమ్మయ్య, పెద్ద పోచాలు, మణి కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించారు. శనివారం గ్రామంలో పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మల్లారం గ్రామంలో ప్రశాంత్ దశ దిన కార్యక్రమంలో పాల్గొని ప్రశాంత్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.

మోడల్ స్కూల్ హాస్టల్‌ను తనిఖీ చేసిన డీఆర్‌డీవో

కాటారం, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని గంగారం మోడల్ స్కూల్ హాస్టల్‌ను డీఆర్‌డీవో, మండల ప్రత్యేకాధికారి బాలకృష్ణ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినులు, సిబ్బందిని సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. వంట, స్టోర్ రూంలను పరిశీలించారు. భోజనం తయారీని, నాణ్యతను తనిఖీ చేసి మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆదేశించారు. డీఆర్‌డీవో తనిఖీ చేసిన సమయంలో హాస్టల్‌లో సంబంధిత కేర్‌టేకర్, ప్రత్యేకాధికారి అందుబాటులో లేరని తెలుస్తోంది.

జాతీయ రహదారిపై గుంతల పూడ్చివేత

కాటారం, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో 353(సీ) జాతీయ రహదారిపై భారీ గుంతలు ఏర్పడి వాహనదారులకు ప్రమాదకరంగా మారగా జీపీ కార్యదర్శి సమీర్‌ఖాన్ శనివారం మరమ్మతులు చేయించారు. సిమెంట్, కంకర తెప్పించి జీపీ సిబ్బంది, తాపీ మేస్త్రీతో తాత్కాలికంగా గుంతలను పూడ్చేయించారు. నిత్యం వందలాదిగా ఇసుక, బొగ్గు టిప్పర్లు, లారీలు ఓవర్ లోడ్‌తో వెళ్తుండటంతో పాటు భారీ వర్షాలకు నీళ్లు నిలిచి గోతులు ఏర్పడ్డాయి. తాత్కాలికంగా గుంతలను పూడ్చిన కొద్ది రోజుల్లోనే మళ్లీ గుంతలు పునరావృతం అవుతాయని, అధికారులు స్పందించి శాశ్వత మరమ్మతు చర్యలు చేపట్టాలని వాహనదారులు, మండలకేంద్రంవాసులు కోరుతున్నారు.

మహిళా కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

ములుగు టౌన్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): ములుగు మండలంలోని బంజరుపల్లిలో మహిళా కాంగ్రెస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా కొండె రమ, ఉపాధ్యక్షురాలుగా కోడిపుంజుల అన్నపూర్ణ, ప్రధాన కార్యదర్శి గంగుల అంజలి, కోశాధికారి పిట్టల లత, అధికారి ప్రతినిధిగా భీమగాని శ్రీలత, కార్యదర్శిగా దాసరి కుమారి, సహాయకార్యదర్శిగా మద్దసాని సరోజనను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు గుంటోజు పావని, ములుగు పట్టణ అధ్యక్షురాలు పిట్టల రాధిక, కార్యదర్శి అల్లూరి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

సొంతింటి స్థలం కేటాయించాల్సిందే..

బ్యాలెట్ ద్వారా కోరిన యాజమాన్యాన్ని సింగరేణి కార్మికులు


కార్మికుల బ్యాలెట్ అభిప్రాయాల్ని వెల్లడిస్తున్న సీఐటీయూ నేతలు

కృష్ణకాలనీ, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): సింగరేణి కార్మికులకు సొంతింటి కల నెరవేర్చాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు అన్ని విభాగాల కార్మికుల నుంచి బ్యాలెట్ ఓటింగ్ నిర్వహిం చారు. దీని ద్వారా కార్మికుల అభిప్రాయాల సేకరించారు. జిల్లా కేంద్రంలోని శ్రామిక భవన్‌లో బ్యాలెట్ ఓట్ల లెక్కింపును శనివారం చేపట్టగా సొంత ఇంటి స్థలం కేటాయించాల్సిందేనని కార్మి కులు కోరినట్టు వెల్లడైంది. సుమారు 300 మంది కార్మికులు బ్యాలెట్ పత్రంపై తమ అభిప్రాయాల్ని తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ రాష్ట్ర నాయకులు కంపెట రాజయ్య, బందు సాయిలు మాట్లాడారు. 40 వేల మంది సింగరేణి కార్మికుల శ్రమ ఫలితంగా వేల కోట్ల రూపాయాల లాభాల్లో సింగరేణి ఉందన్నారు. సింగరేణి వ్యాప్తంగా 18 వేల క్వార్టర్స్ ఖాళీగా ఉన్నాయని, 3.200 క్వార్టర్లు శిథిలావస్థకు చేరుకున్నాయని తెలిపారు. వేలాది ఎకరాల భూమి సింగరేణి ఆధీనంలో ఉందని, కార్మికులకు సొంతింటి నిర్మాణానికి స్థలం కేటాయించి రూ.25 లక్షల వడ్డీలేని రుణాన్ని అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు గుర్రం దేవేందర్, డీకొండ ప్రసాద్, ఎం.రాజేందర్, తోట రమేష్, భిక్షపతి, రవికుమార్, రాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణిలో మితిమీరిన రాజకీయ జోక్యం

ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కొరిమి రాజ్‌కుమార్

కృష్ణకాలనీ, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో రాజకీయ జోక్యం మితిమీరిందని, ఫలితంగా కార్మికుల సమస్యలు పక్కదారి పడుతున్నాయని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ ఆరోపించారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో జరిగిన స్ట్రక్చర్ మీటింగ్‌లో చేసిన ఒప్పందాలు పరిష్కరించడంలో సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందని మండిపడ్డారు. దీంతో హైదరాబాద్‌లో జరిగిన సీఎండీ స్థాయి స్ట్రక్చర్ మీటింగ్‌ను సైతం బహిష్కరించామని ఆయన గుర్తు చేశారు. సొంతింటి పథకం కింద కమిటీని ఏర్పాటు చేసి విధివిధానాలు ప్రకటించి అందుకు అనుగుణంగా అమలు పరుస్తామని చెప్పిన యాజమాన్యం ఇంత రకు నిమ్మకునీరెత్తనట్టు వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. మెడికల్ బోర్డు విషయంలో ఏసీబీ విచారణ పేరుతో బోర్డు నిర్వహించడకుండా కాలయాపన చేస్తూ కార్మికుల జీవితాలతో ఆడుకుంటోందని ఆరోపించారు. ఎప్పటి లాగే మెడికల్ బోర్డు నిర్వహిచాలని, వాస్తవ లాభాలు ప్రకటించి అందలో కార్మికులకు 35 శాతం వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. డిస్మిస్డ్ కార్మికులకు సైతం మరోక అవకాశం ఇవ్వాలని కోరినా పట్టించుకోవడం లేదన్నారు. ఇక సింగరేణిలో కొత్త గనులు రాకుంటే సింగరేణి మనుగడకే ప్రమాదం పొంచి ఉందని అన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి వీడి కార్మికులకు న్యాయం చేయాలని, సమస్యల పరిష్కారానికి దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి మోటపలుకుల రమేష్, నూకల చంద్రమౌళి, దేవా, గణేష్, స్వామి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరాలయంలో అడిషనల్ కలెక్టర్ పూజలు


అడిషనల్ కలెక్టర్ దంపతులను సన్మానిస్తున్న అర్చకులు

మహదేవపూర్, సెప్టెంబరు 13 (ఆంధ్ర జ్యోతి) : మండలంలోని మండలం కాళేశ్వర ముక్తీ శ్వరాలయంలో అడిషనల్ కలెక్టర్ అశోక్‌కుమార్ శనివారం పూజలు నిర్వ హించారు. ముందుగా అడిషనల్ కలెక్టర్‌ను ముందుగా అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివారికి అభిషేకం అనంతరం ఆలయ కార్య నిర్వహణాధికారి ఎస్.మహేష్ స్వామి వారి శేష వస్త్రాలను అందించారు.

తాడ్వాయి మండలానికి 1,200 మెట్రిక్ టన్నుల యూరియా

ములుగు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కల్యాణి


పీఏసీఎస్ కార్యాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న రేగ కల్యాణి

తాడ్వాయి, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): మండలానికి శనివారం వరకు మొత్తం 1,200 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అయ్యిందని ములుగు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కల్యాణి తెలిపారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో యూరియా సరఫరా రికార్డులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ గత సంవత్సరం వెయ్యి మెట్రిక్ టన్నుల యూరియా వినియోగించగా ఈసారి అదనంగా 200 మెట్రిక్ టన్నులు అవసరం ఏర్పడిందన్నారు. మండలంలో 20వేల ఎకరాలు సాగులో ఉన్నాయని, వీటిలో 9,150 ఎకరాలు వరిసాగు, 7,500 ఎకరాలు మొక్కజొన్న, 2,500 ఎకరాలు పత్తి, మిగిలిన 850 ఎకరాలు ఇతర పంటలు సాగులో ఉన్నాయని తెలిపారు. గత సంవత్సరం కంటే మండలంలో మొక్కజొన్న పంట అధికం కావడంతో యూరియా కొరత ఏర్పాడిందన్నారు. రెండురోజుల్లో మండలానికి కావాల్సినంత యూరియా వస్తుందని, అధైర్య పడొద్దని అన్నారు.

హాస్టళ్ల బాలికలకు భద్రత కరువు

(5వ పేజీ తరువాయి)

చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు విద్యార్థినులు ఎక్కడ ఉన్నారో ప్రత్యేక యాప్ ద్వారా ఛేదించారు. చివరకు భూపాలపల్లిలోని ఎల్‌బీనగర్‌లో ఓ మునిసిపల్ అధికారి ఇంట్లో ఉన్నారని తెలియడంతో వార్డెన్లు, తల్లిదండ్రులు అక్కడకు చేరుకొని ఆందోళనకు దిగారు. తల్లిదండ్రులు పిల్లలను ఇంటికి తిరిగి తీసుకెళ్లారు.

భజరంగ్ దళ్, ఏబీవీపీ నేతల ఫిర్యాదు

ఈ సంఘటనపై భజరంగ్‌దళ్, బీజేపీ, ఏబీవీపీ నాయకులు టీపీవో ఇంటి వద్ద శుక్రవారం రాత్రి ఆందోళనకు దిగారు. హిందువులను క్రిష్టియన్లలోకి మత మార్పిడి చేస్తున్నారనే నిరసనకు దిగారు. జై శ్రీరాం అంటూ నినాదాలు చేశారు. మత మార్పిడి చేసే వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సుమారు 50 మంది ఆందోళనకు పూను కోవడంతో పోలీసులు జోక్యం చేసుకుని వారిని సర్దిచెప్పి అక్కడి నుంచి పంపించారు. నిరసనలో సీనియర్ నాయ కులు భట్టు రవి, దొంగల రాజేందర్, పునీత్ తదితరులు పాల్గొన్నారు. ఈ క్రమంలో భజరంగ్‌దళ్, బీజేపీ నేతలు భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేశారు. బాలికలకు మాయమాటలు చెప్పి మత మార్పిడి చేస్తున్నారని ఆరోపించారు. ఈ ఘటనపై విచారణ జరుపుతున్నామని సీఐ నరేష్ తెలిపారు.

స్పందించిన కలెక్టర్.. ఆరా తీస్తున్న విజిలెన్స్

మత మార్పిడి చేస్తున్నారనే సంఘటనపై కలెక్టర్ రాహుల్‌శర్మ స్పందించారు. ఈ ఘటనపై విచారణకు శనివారం ఆదేశాలు జారీ చేశారు. . దీంతో రంగంలోకి దిగిన అడిషనల్ కలెక్టర్లు విజయలక్ష్మి, అశోక్‌తో పాటు ఎస్సీ హాస్టళ్ల ఏఎస్‌డబ్ల్యూవో అజయ్‌కుమార్ వార్డెన్లతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అలాగే ఇంటెలిజెన్స్ అధికారులు సైతం ఈ విషయాన్ని సీరియస్ తీసుకుని విచారణ చేపట్టారు. హాస్టళ్లలోకి వెళ్లి విద్యార్థినులతో మాట్లాడారు. తల్లిదండ్రుల ఫోన్ నెంబర్లు సేకరించి సమాచారం తెలుసుకున్నారు.

ఒకే వార్డెన్.. మూడు హాస్టళ్లు

భూపాలపల్లిలోని ఎస్సీ హాస్టల్‌కు రెగ్యులర్‌గా పనిచేస్తున్న వార్డెన్‌కు మరో రెండు హాస్టళ్లకు ఇన్‌చార్జిగా అధికారులు బాధ్యతలు అప్పగించారు. దీంతో ఇన్‌చార్జిగా ఉన్న హాస్టళ్లకు తాను రెండు మూడు రోజులకోసారి హాజరవుతున్నారని ఆమె తెలిపారు. వార్డెన్‌కు అదనపు బాధ్యతల కారణంగా మిగతా హాస్టళ్లలో భద్రత లేకుండా పోతోందనే వాదనలు వినిపిస్తున్నాయి. భూపాలపల్లి ఎస్సీ హాస్టల్ నుంచి నలుగురు విద్యార్థినులు శుక్రవారం సాయంత్రం 6.30గంటల ప్రాంతంలో బయటకు వచ్చి పట్టణంలోని ఎల్‌బీనగర్ కాలనీలో జరిగే క్రిష్టియన్ ప్రార్థనకు వెళ్లగా రాత్రి 11.00గంటల వరకు కూడా తిరిగి రాకపోవడంతో వార్డెన్‌కు సమాచారం అందింది. ఆ సమయంలో వార్డెన్ భూపాలపల్లి హాస్టల్‌లో లేరు. మహదేవపూర్ హాస్టల్‌కు వెళ్లినట్లు చెబుతున్నారు. ఆమె అందుబాటులో లేకపోవడం వల్లే విద్యార్థినులను బయటకు తీసుకెళ్లగలిగారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఆంధ్రజ్యోతి సదా మీ సేవలో...
దమ్మున్న వార్తలతో అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా !
పత్రికా పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా మాకు ఫోన్ చేసి చెప్పవచ్చును. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా వుంటారు.
సంప్రదించగలరు : జయశంకర్
Jayashankar Aco - 9985426984,
Bhupalpally SR - 8008795764
Mulugu SR - 9849245045, Eturunagaram
SR - 7673960447 ACM - 9985411664